


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 01-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 320 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను

## ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పరిమితులకు లోబడి ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని, లేదా తదుపరి అనుమతులకై ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ హెూదాలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావాల్సిన ఇన్సెంటివ్ సబ్సిడీలు లబ్ధిదారులకు త్వరితంగా అందేలా చూడాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే వారికి కావలసిన సదుపాయాలు కల్పించిన నాడే మరింత మంది ఉత్సాహం చూపుతారన్నారు. కమిటీ మెంబర్ కన్వీనర్ అయిన జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగరాజు జిల్లా పరిశ్రమల కేంద్రం అజెండా అంశాలకు కమిటీకి అందజేశారు. 2017-18 సంవత్సరానికి గాను ప్రోత్సాహకాలు కొరకై 150 క్లెయిమ్‌లు రాగా, 89 క్లెయిమ్‌లు అర్హులుగా నిర్ధారించి సుమారు 8 కోట్ల రూపాయల సబ్సిడీ కొరకై ప్రతిపాదించడమేనదని తెలిపారు. జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పే విషయంలో కాలుష్య నియంత్రణ బోర్డు సరికొత్తగా రూపొందించిన నియమ నిబంధనల మేరకు స్థాపించుకోవచ్చునని తెలిపారు. విశాఖ ఎస్.సి., ఎస్‌టి. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సంక్షేమ సంఘం కోరిన కొన్ని అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తామన్నారు. స్టాండ్ అప్ ఇండియా కమిటీ సమావేశం నిర్వహిస్తున్న సమాచారం తమకు తెలియడం లేదని

తరువాయి 2లో

### ఉద్దానం సమస్యపై పవన్ చొరవ

# ముదావహం

### ముగిసిన బాబు, పవన్‌ల ఏకాంత భేటీ

### హార్వర్డ్ వైద్య బృందంతో సీఎం భేటీ



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏకాంత భేటీ ముగిసింది. ఈ ఏకాంత భేటీలో ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలతో పాటు, పోలవరం, రాజధాని నిర్మాణం, మంజునాథ కమిషన్ నివేదిక అంశాలు చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపైనా వీరిద్దరూ చర్చించినట్టు సమాచారం. అమరావతి నిర్మాణానికి ఈ మూడేళ్లలో తీసుకున్న చర్యలను సీఎం చంద్రబాబు.. పవన్‌కు వివరించినట్టు సమాచారం. కాపు రిజర్వేషన్లపై చర్యలు ముమ్మరం చేసిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది.

**పవన్ చొరవ ముదావహం: సీఎం**

ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారానికి జనసేన అధినేత పవన్

తరువాయి 2లో



## మోడీకి మాజీ సైనికోద్యోగుల బహిరంగ లేఖ

### దళితులు, ముస్లింలపై దాడులపై ఖండన

న్యూఢిల్లీ: దేశంలోని పలుప్రాంతాల్లో ముస్లింలు, దళితులపై చోటుచేసుకొంటున్న దాడులను నిరసిస్తూ మాజీ సైనిక ఉద్యోగులు ప్రధాని మోడీకి బహిరంగ లేఖ రాశారు. ఈ దాడులను వారు తీవ్రంగా తప్పుబట్టారు. గో రక్షకుల పేరుతోనో, ఇతర్రతా కారణాలను చూపుతూ సాగుతున్న దాడుల పట్ల వారు తమ లేఖలో తీవ్ర అభ్యంతరాలను

తరువాయి 2లో



## లాలూకు నితీశ్ మరో షాక్!

పాట్నా: ఆర్జేడీకి రాంరాం చెప్పి బీజేపీతో చేతులు కలిపి మళ్లీ సీఎం అయిన నితీశ్.. 48 గంటల్లోపే లాలూకు మరో షాకిచ్చారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికి వెయ్యి కోట్ల ఆదాయం తెచ్చిపెట్టే ఇసుక దందాలో.. ఎక్కువ

తరువాయి 2లో

## పరిశుభ్రత – పచ్చదనానికి ప్రాధాన్యతనివ్వండి

- రహదారులపై నీరు నిల్వలేకుండా యుజిడికి అనుసంధానించండి
- మీడియన్స్‌పై మొక్కలు గ్యాప్ లేకుండా నిర్వహించండి
- రహదారులన్నీ సక్రమంగా, మెరుగ్గా నిర్వహించండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖ సిటీ: నగరంలో పరిశుభ్రత - పచ్చదనానికి ప్రాధాన్యతనివ్వాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఆర్.టి.సి కాంప్లెక్స్, జివియంసి కాంప్లెక్స్ పరిసరాలలో సోమవారం పర్యటించి పలు సూచనలు చేశారు. ఆర్.టి.సి కాంప్లెక్స్ ప్రక్కనున్న సెంట్రల్ మీడియన్స్‌లో గ్యాప్ లేకుండా మొక్కలను నాటాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. జివియంసి కార్యాలయానికి ఎదురుగానున్న ప్రజామరుగుదొడ్లను సందర్శించారు. పరిశుభ్రత పచ్చదనాలతోనే ఆరోగ్య విశాఖ సాధించవచ్చునని అభిప్రాయ పడ్డారు. పర్యటనలో జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఇ.ఇ మహేష్, ఏ.యం.ఓ.హెచ్ డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పురుషుల భద్రతకు చట్టాలు అవసరం

### సుప్రీం కోర్టు న్యాయమూర్తికి వినతి



విశాఖపట్నం: పురుషుల సంరక్షణకు అవసరమైన విధంగా చట్టాలలో మార్పు తీసుకురావలసిన అవసరం ఉందని మెన్స్ వెల్ఫేర్ మినిస్ట్రీన్ కోరింది. సర్క్యూట్

తరువాయి 2లో

## దౌత్యాధికారులకు ఉద్వాసన

### ట్రంప్‌కు పుతిన్ షాక్



మాస్కో: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. అమెరికా.. రష్యాలోని తమ దౌత్యాధికారులను తగ్గించుకోవాలని పుతిన్ సూచించారు. ఈ మేరకు 755 మంది యూఎస్ దౌత్యాధికారులను దేశం నుంచి పంపించేందుకు తాము నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 1 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కావాలని రష్యా విదేశాంగ శాఖ అమెరికాను ఆదేశించింది. అసలేం జరిగిందంటే..

రష్యాకు వ్యతిరేకంగా ఇటీవల అమెరికా కాంగ్రెస్‌లో బిల్లు పాస్ అయింది. త్వరలోనే ఆ బిల్లుకు ట్రంప్ ఆమోదముద్ర వేసి చట్టం చేయనున్నారు. దీనిపై తీవ్రంగా స్పందించిన రష్యా.. అమెరికా తమ ఉద్యోగులను తగ్గించుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రస్తుతం రష్యాలోని అమెరికా

తరువాయి 2లో



Star Facilities with Economic Price
@1399/-
Centrally located with good hospitality
- 32 " LED TV with USB drive
- E-Safe Locker
- Coffee / Tea Maker
- WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Lift facility
- Standby Generator
- Complimentary Mineral Water Bottle
Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555


### టేకిట్ ఈజీ



మీరూ సీఎం దృష్టిలో పడాలనుకుంటే ఏదో సమస్యపై స్పందించి పాదయాత్ర చేయండి సార్!!

## మీజిల్స్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

### 9 నెలల నుండి 15 సంవత్సరముల వయస్సుగల పిల్లలందరకూ వాక్సినేషన్ వేయించాలి

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: మీజిల్స్ - రుబెల్లా వ్యాది సోకకుండా పిల్లలకు వ్యాక్సినేషన్ చేయించుకో వాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ వ్యాక్సినేషన్ అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో 9 నెలల నుండి 15 సంవత్సరములు పిల్లలందరకూ ఉచితంగా వేయడం జరుగు తుందని అన్నారు. ఆగస్టు 1వ తేదీ నుండి సెప్టెంబర్ 8 వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. సోమవారం ఉదయం కలెక్టర్ ఆర్.కె. బీచ్ నందు మీజిల్స్ - రుబెల్లా వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించడం కోసం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ పిహెచ్‌సిలన్నింటిలో ఈ

తరువాయి 2లో

# పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించాలి



విజయనగరం: పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 158 దరఖాస్తులు వచ్చాయని, 151 దరఖాస్తులకు అనుమతులిచ్చామన్నారు. ఎస్.కోట పోలీసుస్టేషన్‌లో ఇసుక లారీలపై కేసులు నమోదు చేయకుండా పోలీసు స్టేషన్‌లో ఇసుకు లారీఈలను నిలుపుదల చేస్తున్నారని పలువురు పారిశ్రామికవేత్తలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సేకరించడానికి అనుమతిచ్చిందన్నారు. ఇసుక సేకరణలో ఉన్న అపోహలపై అవగాహన కల్పించాలని మైనింగ్ సహాయ సంచాలకులను ఆదేశించారు. ఇసుక కమిటీలతో చర్చలు జరిపి ఇసుక రవాణాకు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాల్టా చట్టంపై అధికారులు అవగాహన కలిగి వుండాలన్నారు. డెక్కన్ ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమ ప్రతినిధులు ఇసుక సేకరణకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. గోపాలపల్లి, వేములాపల్లి ఇసుక రీచ్‌ల అభ్యంతరాలపై రెవెన్యూ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇసుక సేకరణ సమస్యలను పరిష్కరించాలని, పరిశ్రమల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను పలువురు పారిశ్రామికవేత్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది మార్చి 17 నుండి జూలై వరకు 220 సార్లు అంతరాయం కలగడం వలన పరిశ్రమల నిర్వహణ కష్టతరంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ఫైబర్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. గ్రానైట్ లీజుకు 475 దరఖాస్తులు అందాయని వాటిలో 100 దరఖాస్తులను తిరస్కరించామని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్ వివరించారు. సింగిల్ డెస్క్ విధానంలో ఎప్పటికప్పుడు అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు శ్రీనివాసమూర్తి, బి.సుదర్శనదొర, కె.ఆర్.సి. ప్రత్యేక ఉప కలెక్టర్ శ్రీలత, ఎపిఐఐసి జనరల్ మేనేజర్ సి.యతిరాజులు, మేనేజర్ యం.కరుణకుమార్, ఎల్.డి.ఎం. గురవయ్య, కమర్షియల్ ట్యాక్స్ అధికారి డి.కృష్ణ, ట్రాన్స్‌కో, పంచాయితీరాజ్, కాలుష్య నియంత్రణ సంస్థ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దళిత విద్యార్థుల విద్యకు ప్రభుత్వం పెద్దపీట

పార్వతీపురం: ప్రభుత్వం దళితుల విద్యకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. సోమవారం పట్టణంలో 12వ వార్డు ఇందిరకాలనీలో ఎస్సీవిద్యార్థుల కళాశాల బాలుర వసతిగృహం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా బాలికల వసతిగృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులకు ఉపకారవేతనాలు మంజూరు చేయడమేగాక విదేశాల్లో చదివే వారికి కూడా రూ.10లక్షల రుణాలు అందజేస్తుందన్నారు. కళాశాల విద్యనుంచి ఉన్నత విద్య వరకు హరిజన, గిరిజన పిల్లలకు ప్రత్యేక వసతిగృహ సౌకర్యాన్ని ఏర్పటు చేయడమేగాక వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. గ్రామీణప్రాంతాల్లో ఎస్సీ యువత కోసం ప్రత్యేక రుణమేళాను ఏర్పాటుచేసి వారిలో ఆర్థిక స్వాలంబన కలుగజేస్తుందన్నారు. కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక ( పణాళికలు అమలుచేస్తుందన్నారు. వసతిగృహాల్లో పూర్తిస్థాయి మౌళిక సదుపాయాలతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యఅందేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. విద్యతోపాటు వైద్యానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యతిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు పురపాలక శాఖ మంత్రి నారాయణలు అందరిలో ఆంగ్లవిద్యను పెంచడానికి అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ప్రణాళికలు అమలు చేస్తుందన్నారు. దీని ద్వారా వారు ఉన్నత స్థానాలను చేరుకోడానికి సులభంగా అవకాశముంటుందన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో నాలుగు కళాశాల వసతిగృహాలను ప్రారంభించామన్నారు. విద్యార్థులంతా వసతిగృహాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్య అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.శ్రీదేవి, వైస్‌ఛైర్మన్ బి.జయప్రకాష్‌నారాయణ, ఎఎస్‌డబ్ల్యుఓ బి.పార్వతి, హెచ్‌డబ్ల్యుఓలు ధర్మారావు, గౌరీశ్వరి, జె.నాగమణి, ఎం.నాగమణి, టిడిపి పట్టణ అధ్యక్షులు కోలా వెంకటరావు, కౌన్సిల్ సభ్యులు బార్నాల సీతారాం, టిడిపి నాయకులు జి.రవికుమార్, ఎఎంసి మాజీ ఛైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారుల ప్రయోజనాలే ముఖ్యం

**విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చలసాని**

పాయకరావుపేట :- తమ బ్యాంకు ఖాతాదారుల ప్రయోజనాలే ముఖ్యంగా పని చేస్తున్నామని ది.విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. బ్యాంక్ షేర్ హోల్డర్స్ , ఖా తాదారుల సర్వ సభ్య సమావేశాన్ని తుని రైల్వే కళ్యాణ్ భవనంలో సో మవారం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలకనుగుణంగా బ్యాం కింగ్ రంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ సంస్థ అభివృద్దే ద్యేయం గా ముందుకు వెళుతున్నట్లు తెలి పారు. గత ఏడాది నోట్లరద్దు, ఈ ఏడాది జిఎస్టీ ప్రభావం వలన ఉత్ప న్నమయిన పరిస్థితులను ఖాతాదా రులకు వివరించారు.అలాగే సంస్థ అనేక ఒడుదుడుకులను ఎదుర్కొం టున్నప్పటికీ అనేక సంక్షేమ పథకా లు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఇందులో భాగంగా సభ్యుల పిల్లలు విధ్యలో రాణించిన 476 మంది విధ్యార్ధులకు ప్రతిభా పురస్కారాల ద్వారా ఉపకార వేతనాలు అందిస్తు న్నామన్నారు.

మెడీక్లయిమ్ ద్వారా వైద్య ఖర్చులు,సంక్షేమ నిధి నుంచి సహజ,ప్రమాధవశాస్తు మరణించిన సభ్యుల కుటుంబాలకు అందిస్తున్న ఆర్థిక సాయం వంటి వాటిని ఛైర్మన్ రాఘవేంద్రరావు ఏకరువు పెట్టారు. అలాగే బ్యాంక్ డిపాజిట్ల కంటే రు ణాలనే అధికంగా ఇవ్వటం జరుగు తుందని ఈ పరిణామం సహేతుకం కాదని, డిపాజిట్లను పెంచవలసిన ఆవశ్యకత వుందని బ్యాంక్ సిబ్బం దికి సూచించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు భాస్కరరావు,రాఘవరావు,కార్య నిర్వహణాధికారి పి.వి.నరసింహ మూర్తి, డైరెక్టర్లు రావు జగ్గారావు, కామరాజు,తుని బ్రాంచ్ మేనేజర్ లొడగల శ్రీనివాసరావు,వెలుగుల అర్జునరావుతోపాటు పలువురు ఖాతాదార్లు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటిడిఎ గ్రీవెన్స్‌కు వినతులు వెల్లువ

పార్వతీపురం: స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో సోమవారం ప్రాజెక్టు అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ నిర్వహించిన గ్రీవెన్స్‌కు వినతులు వెల్లువలా వచ్చాయి. ఇందులో కురుపాం మండలం ఏగులవాడ పంచాయతీ ఈతమాను గూడకాలనీకి చెందిన బిడ్డిక ఈశ్వరరావు తదితరులు రెండుబోర్‌వెల్స్ లేదా మోటారు బోరువెల్ మంజూరు చేయాలని కోరారు. కురుపాం మండలం గొటివాడ పంచాయతీ బండిగూడ గ్రామానికి చెందిన ప్రజలు మంచినీటి బోరు మంజూరు చేయాలని కోరారు. తనకు ట్రైకార్ రుణం మంజూరు చేయాలని సాలూరు మండలం పెదపదం పంచాయతీ పాలమామిడివలస గ్రామానికి చెందిన తాడంగి సోమయ్య వినతి అందించాడు. స్లాబ్ ఇల్లు బిల్లు మంజూరు చేయాలని కురుపాం మండలం ఏగులవాడ పంచాయతీ శారదాపురం గ్రామానికి చెందిన బిడ్డక అడ్డ వినతి అందించాడు. కొమరాడ మండలం పూడేసు గ్రామానికి చెందిన నిమ్మక వీరయ్య తమ కుమారుడు హిమరిక లింగిరాజు కరెంటుషాకు తగిలి 30 రోజులు గడచిందని, పార్వతీపురంలోగల కర్షకమహర్షి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, వైద్యం చేయించేందుకు సహాయం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ విఎస్‌ప్రభాకరరావు, డిడి నారాయణుడు, ఇఇ కుమార్, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యుత్‌శాఖ సిబ్బంది, వివిదశాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు సాగుపట్టాలివ్వండి

## ఆర్‌డిఓకు సిపిఐ వినతి

పార్వతీపురం: బొబ్బిలి మండలం సిహెచ్.బొడ్డవలస పంచాయతీ గోపాలరాయుడుపేట, దిబ్బగుడ్డివలస పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల గిరిజనులకు సాగుపట్టాలివ్వాలని సిపిఐ పార్వతీపురం నియోజకవర్గ కార్యదర్శి ఆర్‌విఎస్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ బి.సుదర్శనదొరను కలిసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పంచాయతీ పరిధిలో ఉన్న చెల్లువలస, కొత్తమూలవలస, చినసిముడుగుడ్డివలస, పెదసిముడిగుడ్డవలస, కాముపలస, మోసాయివలస, నిమ్మలపాడు, లోతుగెడ్డ, కేసాయివలస, అక్కేనవలస, ఒడ్డివలస, బట్టివలస, దిబ్బగుడ్డివలస, గోపాలరాయుడుపేట, కోయకొండవలస, తదితర గిరిజన గ్రామాలకు సంబంధించిన వారు ఫారెస్టు భూమిని సుమారు 30-35 సంవత్సరాలు నుంచి సాగుచేస్తున్నారని, ఈ గిరిజనులకు న్యాయం చేసి సాగుపట్టాలు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న 'శ్రీషిరిడి సాయి సంకీర్తన'

విశాఖపట్నం: శ్రీ షిరిడీ సాయి సంకీర్తనా సమితి వారి ఆధ్వర్యంలో సాయి సంకీర్తన సేవా కార్యక్రమంలో భాగంగా శ్రీ షిరిడి సాయి సంకీర్తనను సూర్యబాగ్ దరి సంస్థ ఉప కార్యాలయంలో ఘనంగా నిర్వహించినాము. ముందుగా మారోతు అరుణకుమారి, కోసూరు సత్యవతిలు జ్యోతిని వెలిగించి ఆధ్యాత్మిక సాంప్రదాయ రీతిలో శ్రీ విఘ్నేశ్వరునికి, శ్రీ షిరిడీ సాయికి, శ్రీ వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్ శ్రీ షిరిడీ సాయి ప్రేమ తత్వం పై ప్రవచణం చేసి శ్రీ షిరిడి సాయి దివ్య లీలలను భక్తులకు అందరికీ తెలియజేశారు. అనంతరం శ్రీ షిరిడి సాయి సంకీర్తన సమితి ప్రతినిధి మురళీ కృష్ణ వారి భక్త బృందం సభ్యులు శ్రీ షిరిడీ సాయి బాబా సంకీర్తనలను శ్రావ్యంగా ఆలపించి భక్త జనుల మన్ననలను పొందారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, సంఘ సేవకురాళ్లు కె.సత్యవతి, ఎమ్.అరుణ కుమారి, దేవరపల్లి వెంకట రాధిక, డి.వి.చైతన్య పరిసర ప్రాంతవాసులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదములు, ఫలహారము అందజేసినాము.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

లక్కవరపుకోట: ఇక్కడ విశాఖ- ఎస్.కోట రోడ్డుపై సోమవారం మధ్యాహ్నం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో అప్పలరాజు అనే యువకుడు అక్కడికక్కడే మరణించారు. మరణించిన యువకుడు, మరో యువకునితో కలసి మోటారు బైక్‌పై విశాఖ వైపు మంచి వస్తుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు చెపుతు న్నారు. అయితే యువకుడు ఏదైనా వాహనం ఢీకొనడం వలన గుద్దడం వలన చనిపోయాడా లేదా సెల్ఫ్ యాక్సిడెంట్ అనే విషయం తెలియలేదు. మృతునిది ఎస్.కోట అని తెలిసింది. ఇతనికి ఇటీవలనే వివాహం జరిగింది. అలాగే ఇతనితో పాటు ప్రయాణిస్తున్న యువకునికి తీవ్రగాయాలు తగిలాయి. ఇతన్ని విశాఖ తరిలించారు. స్థానిక పోలీసులు మృతదేహాన్ని ఎస్.కోట సి.హెచ్.సి.కి తరలించారు.

# అనాధ బాలలకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ



భీమునిపట్నం : భీమునిపట్నం కృష్ణాకాలనీలో ఉన్న నవజీవన్ అనాధ ఆశ్రమంలో ఉన్న బాలలకువిశాఖ ఎవిఎన్ కళాశాలలో 1985-88 బిఎస్సీ విద్యార్థులు సుమారు రు. 20 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్‌లు, 125 కేజీల బియ్యం, 25 కిలోల కందిపప్పు అందచేశారు. విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఐ రామకృష్ణ మాట్లాడుతూ 2016లో సంఘం ఏర్పాటుచేసి అభివృద్ధికి నిరుపేదలకు సేవచేయాలని నిర్ణయించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఆశ్రమ నిర్వాహకులు స్వాతి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో పి. విజయ్‌కుమార్‌వర్మ, సుగుణాకరరావు, ఎస్. శ్రీనివాస్, టి. సురేష్ కుమార్, డి. శ్రీధర్, ఎం. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బస్‌పాస్ దరఖాస్తుల ఆహ్వానం

ఆలమూరు :- మండల పరిధిలోని దివ్యాంగులు బస్‌పాస్‌లు కొరకు ఆగస్టు 3వతేదీలోగా దరఖాస్తులు అందజేయవచ్చునని ఎంఈఓ ఐ.రాజేశ్వరరావు తెలిపారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ బస్‌పాస్‌లు కావలసిన దివ్యాంగులు తమ ఆధార్‌కార్డు, వైద్యాధికారి యిచ్చిన వికలాంగ దృవీకరణపత్రం జిరాక్సుతోపాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు కలిపి గురువారం లోపుల మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో అందజేయాలని, అర్హులను గుర్తించి బస్‌పాస్‌లు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# దౌత్యాధికారులకు ఉద్వాసన

ఎంబసీల్లో 1000 మందికి పైగా ఉద్యోగులున్నారు. వీరిలో అమెరికన్లతో పాటు రష్యన్లు కూడా ఉన్నారు. అయితే ఈ సంఖ్యను 455కు తగ్గించుకోవాలని రష్యా ఆదేశించింది. మిగిలిన వారిని సెప్టెంబర్ 1 నుంచి తొలగించాలని పేర్కొంది.

దీనిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ స్థానిక మీడియాతో మాట్లాడారు. రష్యా, అమెరికా మధ్య సత్సంబంధాలు పెరుగుతాయని భావించాం. కానీ పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. అమెరికాకు దీటుగా సమాధానం చెప్పాల్సిన సమయం ఇదే అని మేం అనుకున్నాం అని పుతిన్ అన్నారు.కాగా.. దీనిపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించింది. ఇది అవాంఛనీయమైన ఘటన అని పేర్కొంది. రష్యా నిర్ణయంపై ఇప్పుడే ఎలాంటి ప్రకటనలు చేయలేమని తెలిపింది. అయితే రష్యాలోని అమెరికా దౌత్య కార్యాలయాల్లో ఎంతమంది పనిచేస్తున్నారో చెప్పేందుకు విదేశాంగ శాఖ నిరాకరించింది.

కాగా.. రష్యా, అమెరికా మధ్య ఇలా దౌత్యవేత్తలను తగ్గించడం ఇది తొలిసారేం కాదు. 2016లో అమెరికా అధ్యక్ష ఎన్నికల విషయంలో రష్యా జోక్యం చేసుకోవడంతో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ నేపథ్యంలో అమెరికాలో పనిచేస్తున్న 35 మంది రష్యన్ దౌత్యవేత్తలను దేశం నుంచి పంపిస్తూ ఆదేశాలు జారీచేశారు.

# లాలూకు నితీశ్ మరో షాక్!

వరకు అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్న వారు ఆర్జేడీ అధినేత లాలూ సన్నిహితులే. గతంలో కోర్టు ఆదేశాల మేరకు అప్పటి డీఐజీ ఇసుక మాఫియాపై విచారణ జరపగా.. లాలూ క్లోజ్ ఫ్రెండ్స్ పేర్లు బయటపడ్డాయి. అందులో ఎమ్మెల్యేలు అరుణ్ యాదవ్, రాధాచరణ్ సేఠ్, మరో నేత సుభాష్ యాదవ్ కూడా ఉన్నారు. ఈ విషయంలోనే నితీశ్, లాలూ మధ్య అప్పట్లో విభేదాలు వచ్చాయి. ప్రభుత్వం అనుమతి ఇచ్చినదాని కంటే 25 రెట్లు ఎక్కువ ప్రదేశంలో ఇసుక తవ్వకాలు సాగుతున్నాయని ఈ విచారణలో తేలింది. పర్యావరణ నిబంధనలను అస్సలు పాటించలేదని స్పష్టంచేసింది. ఇప్పుడీ ఇసుక దందాపై ఉక్కుపాదం మోపడం వల్ల లాలూని కోలుకోలేని దెబ్బ తీయాలని నితీశ్ భావిస్తున్నారు. గత వారం ఆర్జేడీకి గుడ్‌బై చెప్పి తన పాత మిత్రుడు బీజేపీతో నితీశ్ చేతులు కలిపిన విషయం తెలిసిందే.

# మోడీకి మాజీ సైనికోద్యోగుల బహిరంగ లేఖ

వ్యక్తం చేశారు. దేశంలో ఏం జరుగుతోందో అర్థం కాని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని వారు ఆ లేఖలో అభిప్రాయపడ్డారు. అకారణంగా చోటుచేసుకొంటున్న దాడులను వారు ప్రస్తావించారు. అంతేకాదు ముస్లింలు, దళితలను లక్ష్యంగా చేసుకొని చేసే దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్టు వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ దాడులను ఖండించిన వారిని జాతి వ్యతిరేకులుగా చిత్రీకరించే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఈ తరహ ప్రచారాన్ని కూడ తాము ఖండిస్తున్నట్టుగా వారు ఆ లేఖలో పేర్కొన్నారు. సుమారు 114 మంది మాజీ సైనికోద్యోగులు ఈ లేఖపై సంతకాలు చేశారు.

# ఉద్దానం సమస్యపై పవన్ చొరవ ముదావహం

కల్యాణ్ చొరవ తీసుకోవడం అభినందనీయమని చంద్రబాబు అన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్య 30 ఏళ్లుగా పీడిస్తూనే ఉందని, సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందన్నారు. హార్వర్డ్ వైద్య బృందం సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని సీఎం స్పష్టంచేశారు. కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొంటామన్నారు. వ్యాధిగ్రస్తులకు ఉపశమనం కల్గించే అనేక చర్యలు ప్రభుత్వం తీసుకుందన్నారు.

***హార్వర్డ్ వైద్య బృందంతో సీఎం భేటీ***

ఏకాంత భేటీ అనంతరం హార్వర్డ్ ప్రొఫెసర్లు, వైద్యుల బృందంతో కలిసి పవన్ ముఖ్యమంత్రిని కలిశారు. ఈ భేటీలో మంత్రి కామినేని శ్రీనివాస్, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్యపై ప్రభుత్వపరంగా తీసుకున్న చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాల కొండయ్య హార్వర్డ్ వైద్య బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు

# జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలి

దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధి కాకి చంద్రశేఖర ప్రసాద్ తెలపగా, తదుపరి సమావేశ తేదీని వారికి తెలియజేయాల్సిందిగా లీడ్ బ్యాంకమ మేనేజర్ శరత్ బాబును కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపిఐఐసీ అదనపు ఇడి మహేశ్వర రెడ్డి, ఐలా కమిషనర్ వేణుగోపాల్, ఇతర అధికార్లు పాల్గొన్నారు.

# మీజిల్స్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

వ్యాక్సినేషన్ వేయపడుతుందన్నారు. పిల్లలందరికీ వాక్సినేషన్ వేయించి వారు ఈ వ్యాధుల బారినపడకుండా చూడాలన్నారు. విశాఖపట్నం గ్రామీణంలో 6 లక్షల మంది, జిల్లాలో 2 లక్షలు, జివిఎంసి పరిధిలో 3 లక్షల మంది పిల్లలు ఉన్నారని జిల్లాలో వీరికి వ్యాక్సినేషన్ వేయించాలన్నారు. దీని కోసం వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు గావించిందన్నారు. 9 నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్ల వయస్సు గల పిల్లలకు మీజిల్స్, రుబెల్లా వ్యాధులు సోకే ప్రమాదం వుందని, ఈ వైరస్ సోకకుండా జాగ్రత్త పడాలంటే ఈ టీకా వేయించుకోవాలని అన్నారు. గతంలో వాక్సిన్ వేయించుకున్న చిన్నారులకు కూడా ఈ టీకా వేయించాలని తెలిపారు. అధిక జ్వరం, ఇతర తీవ్రమైన వ్యాధులు వున్నపుడు ఈ టీకాలు వేయించకూడదని, అపస్మారక స్థితిలో వున్నపుడు పలు రుగ్మతలతో చేరిన పిల్లలకు, అలర్జీ, రియాక్షన్ వచ్చిన వారికి ఈ వేక్సిన్ వేయించకూడదని అన్నారు.

ఈ కార్యక్రమలో డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ రమేష్, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్, జెడి రామారావు, వైద్య విద్యార్థులు నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పురుషుల భద్రతకు చట్టాలు అవసరం

హౌస్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్‌ను మెన్స్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ నిర్వాహకులు ఎం. శేషగిరిరావు కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొన్ని చట్టాల వలన పురుషులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. అధిక సమయాలలో ఈ చట్టాలు దుర్వినియోగం కావడం జరుగుతోందన్నారు. పురుషుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు కావాలని, బాలల సంక్షేమానికి ప్రత్యేక శాఖ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టాలలో తగిన మార్పులు తీసుకురావాలన్నారు. 498ఏ, 377, 376, 354, 506, 509, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయన్నారు. వీటిలో తగిన మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమెండ్‌మెంట్ చేసి చట్టాలలో తగిన మార్పులను తీసుకురావాలని కోరారు. ఎటువంటి విచారణ జరపకుండా అరెష్టులు చేయడం తగదని, ఉన్నతాధికారుల అనుమతులు ఉండాలని కోరారు.

దీనిపై జస్టిస్ జాస్తి చలమేశ్వర్ స్పందిస్తూ న్యాయశాఖ పరంగా చట్టాలలో మార్పులకు అవసరమైన విధగా తాము ఈ డిమాండ్లను పంపడం జరుగుతుందన్నారు. అదే విధంగా పార్లమెంట్‌లో చట్టాల మార్పులకు సైతం లేఖ రాయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు డేవిడ్ క్రాంతి, శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మారోజ్ సంజీవ్ పుట్టినరోజు వేడుకలు



భీమునిపట్నం : భీమునిపట్నంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు విడిది కార్యాలయంలో భీమిలి డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంటా నూకరాజు, కార్యదర్శి జి. సన్యాసినాయుడు ఆధ్వర్యంలో టిడిపి యువజన నాయుకుడు మారోజ్ సంజీవ్ కుమార్ పుట్టినరోజు వేడుకల ఘనంగా జరిపారు. కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో ఎం. సత్యవరప్రసాద్, పి. యోగేశ్వరరావు, డి. వెంకటేష్, కె. అప్పలనాయుడు, కె. నాగరాజు, వి. సత్యరావు, జి. పోలిరాజు, పి. అప్పలరావు, ఎస్. జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# చిరువర్తకుల జీవనోపాధికి.. దెబ్బతీయవద్దు

**- హాకర్స్‌జోన్ ఏర్పాటు చేయండి; ఉపాధి కల్పించండి**

**- ఎల్ఐసి పుట్‌పాత్ చిరువర్తకులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే**



విశాఖపట్నం: 25ఏళ్ళుగా ఈ పుట్‌పాత్‌ల మీదే చిరు వ్యాపారాలు చేసుకుంటున్నారు. భార్య, పిల్లలను పోషించుకుంటున్నారు. వారికి అదే బతుకు తెరువు. ఇప్పుడు వున్న ఫలంగా పొమ్మంటే ఎక్కడికి పోతారు. పిల్లలతో సహా 80 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. హాకర్స్ జోన్ కట్టివ్వండి. అద్దెలు కూడా చెల్లిస్తారు. దయచేసి ఈ నిరుపేదలను రోడ్డుమీదకు నెట్టొద్దు అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ రైల్వే డీఆర్ఎం మాథూర్‌తో విన్నవించుకున్నారు. ఎల్ఐసి ఫుట్‌పాత్‌పై వున్న దుకాణాలు తెరవకుండా రైల్వే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఫుట్‌పాత్ వర్తకులంతా కుటుంబాలతో సహా ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వారికి అండగా నిలిచి డీఆర్ఎంను కలిసి పరిస్థితి వివరించారు.

అదేస్థలంలో హాకర్స్ జోన్ కట్టిస్తే అద్దెలు కూడా చెల్లిస్తారని, రైల్వేకు కూడా ఆదాయం సమకూరుతుందని ప్రతిపాదన చేశారు. చిరువర్తకులకు మీరే దారి చూపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిశారు.

80 కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారికి ప్రత్యేక హాకర్స్ జోన్ ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జివియంసి కమిషనర్ హరినారాయణన్‌తో మాట్లాడారు. అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఆందోళన చెందవద్దని, అందరికీ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. హాకర్స్ జోన్ ఏర్పాటు చేస్తామన్నారు.


**ignou INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY**
**Visakhapatnam Regional Centre**

**ADMISSION NOTIFICATION FOR JULY 2017 CYCLE**

Indira Gandhi National Open University, one of the Mega-Universities in the world, announces ADMISSION to its Distance Education Academic Programmes for the Academic Cycle Commencing from July 2017.

**P.G. Programmes** M.A: ● English ● Hindi ● History ● Economics ● Public Administration ● Philosophy ● Extension & Development Studies ● Political Science ● Sociology ● Distance Education ● Rural Development ● Tourism Management ● Education ● Gandhi & Peace Studies ● Gender & Development Studies. ● M.Com ● MSW

**Degree Programmes** ◆ B.A. ◆ B.Com ◆ B.Sc ◆ BLIS ◆ BSW ◆ BTS

**P.G. Diploma / Diploma Programmes** ● Urban Planning & Development ● Applied Statistics ● Aquaculture ● Journalism & Mass Communication ● Disaster Management ● Tourism Studies ● International Business Operations ● Rural Development ● Nutrition & Health Education ● Women Empowerment & Development ● HIV & Family Education ● Educational Management & Administration ● Dairy Technology (Offline) & Many more

**IGNOU Provides Fee Reimbursement to SC & ST Candidates for B.A., B.Com, B.Sc, BSW, BTS & Diploma Programmes**

Admission Form can be filled online at https://onlineadmission.ignou.ac.in/admission/

Contact: IGNOU Regional Centre, 2nd Floor, VUDA Complex, Ushodaya Junction, MVP Colony, Visakhapatnam 17, Ph: 0891-2511200/300/400, Cell: 84 990 844 20, visit website: www.ignou.ac.in or www.rcvishakhapatnam.ignou.ac.in

**Study Centres:** Dr. L. Bullayya College, Visakhapatnam, Land Line : 0891 2740293; MVR College, Gajuwaka, Ph: 9866061136; Ideal College, Kakinada, Ph: 0884 2358015; Government Arts College, Rajahmundry, Ph: 0883-2433002; SKBR College, Amalapuram, Ph: 9441208805; Government Degree College, Tuni, Ph: 94900 58322; Dr. B.R. Ambedkar University, Etcherla, Ph: 9441020333; BGCSR College, Rajam, Ph: 9491816025, MRPG College, Vizianagaram, Ph. 7730084080, AMAL College, Anakapalli Ph. 9085481837, Holy Spirit College, Seriguden, Ph. 9440028276.

**Offline Admissons** IGNOU also offers Offline Admission for B.Com(A&F) and M.Com(F&T), B.Com(CA&A) and M.Com(BP&CG), B.Com(F&CA) and M.Com(MA&FS) in collaboration with the Institute of Chartered Accountants of India, Institute of Company Secretaries of India and Institute of Cost Accountants of India. Cost of Prospectus: Rs.750/- or by post by sending a DD of Rs. 800/- in favour of IGNOU, payble at Visakhapatnam. Regional Director

**Last Date for Applying: 18-08-2017**


# వేణుగోపాల్ స్వామికి మకర తోరణం



గాజువాక: కొత్తగాజువాక బాల చెరువు రోడ్డు సీతారామ్‌నగర్ ప్రాంతంలోని శ్రీశ్రీశ్రీ సీతారామ కృష్ణ మహాలక్ష్మి సమేత అభయాంజనేయ స్వామి ఆలయలోని శ్రీశ్రీశ్రీ వేణుగోపాల్ స్వామికి కరజాడ ఆదినారాయణ,లక్ష్మి దంపతులు సోమవారం మకర తోరణాన్ని సమర్పించారు. తొలుత స్వామివారికి ఆలయ అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వార్ధ భావాన్ని వీడనాడాలని, ఆద్యాత్మిక భావాలతో మెలగాలని అన్నారు. అనంతరం సాయంత్రం అత్యంత వైభవంగా బైటో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సరుకుల్లో కోత
# పేదవాళ్లకు వాత

పరవాడ : పేదల సంక్షేమమే ధ్యేయమంటూ ప్రగల్బాలు పలుకుతున్న పాలకులు క్షేత్రస్థాయిలో అందుకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారు. ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా సరఫరా అయ్యే సరుకులు పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు ఇప్పుడా సరుకులును ప్రభుత్వం ఒకొక్కటి రద్దు చేస్తూ పేదలను కష్టాల్లోకి నెట్టింది.రేషన్ డిపోల వద్ద ఒక అప్పుడు కిరోషన్ ,కందిపప్పు,గోదమపిండి,బియ్యం,పంచదార ఇచ్చేవారు. ఇప్పుడువి అన్ని కనుమరుగుఅయ్యాయి.ప్రస్తుతము బియ్యం మాత్రమే ఇస్తున్నారు. బహిరంగా మార్కెట్లో వీటి దరలు చాలా అదికింగా ఉన్నాయి.రేషన్ డిపోల వద్ద వీటి దరలు కిలో పంచదార7రూ, లీటర్ కిరోసిన్ 15 ,గొదమపండి16రూ చొప్పన ఇచ్చేవారు. బహిరంగా మార్కట్లో విటీకి రెట్టింపుగా ఉన్నాయి.ఇవి కొనలేక సామాన్య ప్రజలు లభొధిభోమంటున్నారు. ఇప్పటికి అయిన పాలకులుస్పందించి నిత్యవసరవస్తువులు మరల తిరిగిరేషన్ డిపోలో ఇచ్చేవిదంగా చర్యలు తీసుకుంటారుఅని ప్రజలు కొరుతున్నారు.

## సింహాద్రినాధుని హుండీ ఆదాయం
# రూ.75.20 లక్షలు

సింహాచలం: సింహగిరిపై కొలువై ఉన్న వరాహలక్ష్మీనృసింహ స్వామివారి హుండీ ఆదాయం20 రోజులకుగాను రూ.75.20లక్షలు ఆదాయం లభించింది. రూ.75,20,195లు స్వామివారికి భక్తులు ముడుపులు మొక్కుబడులు, కానుకలుగా బంగారం0061.380 మిల్లీ గ్రాములు, వెండి 5కేజీల 520 గ్రాములు హుండీలో వేశారని కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామ చంద్రమోహన్ తెలిపారు. హుండిలేక్కింపులో దేవస్థానం అధికారులు, సిబ్బంది, శ్రీహరి సేవా సత్సంగ్ సేవ సంఘం వారు పాల్గొన్నారు.

## 9 వార్డులో నీటి సమస్యను పరిష్కరిస్తాం

**మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ**

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీలోని 9 వార్డులో తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణను విన్నవించుకున్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామన్నారు. సీజన్‌లో పరికరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు చెప్పారు.

# తోటి మానవులను ఆదుకోవడం మానవధర్మం

**- మథర్ చారిటబుల్ చేస్తున్న సేవలు అభినందనీయం**

**- మాజీ జెడ్పీటీసీ కొటాన రాము**




పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న కొటాన రాము

సబ్బవరం: సమాజంలో తోటి మానవులను ఆదుకోవడం మానవ ధర్మమని మాజీ జెడ్పీటీసీ కొటాన రాము పేర్కొన్నారు. మండల కేంద్రంలో దుర్గమాంబగుడి వద్ద మథర్ ఛారిటబుల్ ఆధ్వర్యంలో కడు పేదవారికి ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొటాన రాము పాల్గొని ఆహార పొట్లాలను పేదవారికి ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో తోటి మానవులను ఆదుకోవడం మానవ ధర్మమని అన్నారు. మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత పేదవారికి దానం చేయడం మంచి గుణమన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి పేదవారిని ఆదుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్క మనిషి దానం చేయాలనే గుణం అలవర్చుకోవాలని, మథర్ ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు సత్యగంగరాజు ప్రజలకు చేస్తున్న సేవలన కొనియాడారు. ఈ ట్రస్టుకు అందరి సహాయ సహకారాలు అందించాలని ప్రజలను కోరారు. ట్రస్ట్ అధ్యక్షుడు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ట్రస్టు ఏర్పాటు చేసిన దగ్గర నుండి ప్రతి యేటా పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్నామని, అదేవిధంగా వైద్యం కోసం ప్రజలకు వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. సబ్బవరంలో విద్యార్ధులు చదువుకొనేందుకు గ్రంధాలయం ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కర్రిబాబు, టి.శేఖర్, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'శ్రమణకం' నాటక ప్రదర్శన



విశాఖపట్నం: రంగసాయి నాటక సంఘం 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నేడు హైదరాబాద్ యువ కళావాహిని అండ్ గురుప్రసాద్ కల్చరల్ ఫౌండేషన్‌చే 'శ్రమణకం' చారిత్రాత్మక నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు బొడ్డేటి జగత్‌రావు, నాగబోయిన నాగేశ్వరరావు తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2010లో ప్రారంభమైన రంగసాయి నాటక సంఘం ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ నాటక నిర్వహణ సంస్థగా గుర్తింపు పొందిం దన్నారు. సంస్థ వార్షికోత్సవం సందర్భంగా నేటి సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో నాటక ప్రదర్శనకు కళాభిమానులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో రవిబ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

# 32లక్షల గంజాయి పట్టివేత



గంజాయి నిందితులతో పోలీసులు

నర్సీపట్నం : 32లక్షల విలువ గల గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా ఒక లారీ, 500 నగదు, మూడు సెల్‌ఫోన్లు, 1620 కేజీల గంజాయి ఏపి 16 యు 9153 నెంబరుగల లారీని సీజ్ చేయడం జరిగిందని పట్టణ సిఐ ఎస్.సింహాద్రినాయుడు తెలిపారు. సోమవారం ఆయన టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టౌన్ ఎస్సై అప్పన్నకు అందిన సమాచారం మేరకు అయ్యన్నకాలనీదగ్గరలోని డిగ్రీ కళాశాల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. లారీలో తౌడుబస్తాల మాటున గంజాయితరలిస్తున్నట్లు ఎస్సై అప్పన్నకు అనుమానంవచ్చింది. లారీలో ఉన్న వ్యక్తులను దీక్షగా పరిశీలించగా వారి ప్రవర్తన బట్టి అనుమానాన్ని బలపర్చుకొని వాహనాన్ని తనిఖీ చేయించారు. దీంతో గంజాయి మూటలు బయట పడ్డాయి. డ్రైవర్ తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రికి చెందిన కోరాతల సత్తిబాబు (25), జికెవీధి మండలం దారకొండ గ్రామానికి చెందిన పూజారి బాబురావు గంజాయిని ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. దారకొండకు చెందిన వంతల బంది(21), మహారాష్ట్ర నాగపూర్‌కు చెందిన సుదంప్రవీణ్‌పటి, వరంగల్‌కు చెందిన కొప్పిశెట్టి మునమ్మ తదితరులను అరెస్టు చేశారు. మరో ముగ్గురు తప్పించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. విలేకరులసమావేశంలో పట్టణ ఎస్సై దామోదర్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కిక్‌బాక్సింగ్ ఛాంపియన్ షిప్-2017ను కైవసం చేసుకున్న విశాఖ



గాజువాక: రాష్ట్ర 25వ కిక్‌బాక్సింగ్ ఓవరాల్ ఛాంపియన్ షిప్-2017 ఢాల్ఫిన్ ట్రోఫీని విశాఖ జిల్లా కైవసం చేసుకుంది. పెదగంట్యాడ వికాష్ నగర్ రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో డాల్ఫిన్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్-2017 పోటీలను శనివారం నిర్వహించారు. దీంట్లో గెలిపొందిన మొదట విజేత విశాఖ జిల్లా టీంకు రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోషియోషన్ అధ్యక్షులు డా. కరణం రెడ్డి నర్శింగరావు, రెండోవ విజేతలైన తూర్పుగోదావరిజిల్లా టీంకు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య చేతులు మీదుగా బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా కరణం రెడ్డి నర్శింగరావు మాట్లాడుతూ నిర్వహించిన పోటీలలో విశాఖ జట్టుకు ప్రథమ స్థానం రావడం ఆనందంగా వుందని అన్నారు. క్రీడాకారులు మరింత ఉత్తమ ప్రతిభ కనబర్చి, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరుతేవాలని కోరారు. క్రీడలను అన్ని విధాలుగా ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ క్రీడలను ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు. రాష్ట్రం లోని 13జిల్లాలకు చెందిన క్రీడాకారులు కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. గెలుపొందిన రెండు జిల్లాల జట్లు అక్టోబర్‌లో జరగనున్న జాతీయ కిక్ బాక్సింగ్ క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. వారికి కె.యన్.ఆర్ సంస్థ సహాయ సహకారాలందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిక్‌బాక్సింగ్ సెక్రటరీ ఆనందబాబు, నిర్వాహకులు నూకరాజు, కుమర్‌రాజు, తెదేపా మహిళా నాయకురాలు సిగటాపు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెక్కుల పంపిణీ కార్యక్రమం

సబ్బవరం: వంగలి భూముల విషయంలో స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 9గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగునని మండల టీడీపీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు విలేకర్లకు సోమవారం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిధిగా పాల్గొని పెట్రో యూనివర్శిటీలో భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం కింద చెక్కులు పంపిణీ చేస్తారని మిడతాడ మహాలక్ష్మినాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అందరూ రావలసిందిగా కోరారు.

# అ'పూర్వ'మిత్రుల కలయిక



విశాఖపట్నంలో సుమారు 40 సంవత్సరాలు క్రితం కలిసి ఇంటర్మీడియట్ చదువుకున్న విద్యార్థులు వివిధ దేశాల నుంచి వచ్చి కలిసి పరస్పరం పలకరించకున్నారు. వీరంతా ఉత్సాహంగా వివిధ రాకల ఆటల పోటీలు నిర్వహించుకున్నారు. వీరంతా నేటి యువతరానికి ఆదర్శవంతంగా నిలిచారు. అపూర్వ కలయికను చూసి అందరూ చాలా సంతోషించారు. కాంప్లెక్స్ బెటాలియన్ అనే పేరుతో పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. 1978-79 సంవత్సరంలో సైన్స్ చదువుకున్న విద్యార్థులే వీరంతా. మిత్రులంతా దేశ విదేశాలలో ప్రముఖ కంపెనీలలో ఇంజనీర్లుగా నియమితులై దేశానికి గొప్పగొప్ప సేవలం దిస్తున్నారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు.

# ఘనంగా విశాఖ జిల్లా గౌడ సంఘం ఎడ్యుకేషనల్ అవార్డ్స్



విశాఖపట్నం: విశాఖ జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ఆడిటోరియంలో గౌడ సంఘం ఎడ్యుకేషనల్ అవార్డ్సు వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 2016-17 సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్, ఎంసెట్‌ల్లో ప్రతిభ చూపిన గౌడ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. డ్రాయింగ్ పోటీల్లో ఉత్తీర్ణులైన వారికి బహుమతులు, పేద విద్యార్థులకు కొంతమంది దాతలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వదూవరుల పరిచయ వేదికకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి రాజమండ్రి, కాకినాడ, తుని, నిడదవోలు, విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాల్లో నుంచి 65మంది హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మార్గాన రామారావుగౌడ్, పరీదుల శ్రీనివాసరావుగౌడ్, వెంకట రమణమూర్తి గౌడ్, మార్గాన చిన్నబాబు గౌడ్, ఏకులమదగౌడ్, రవికుమార్ గౌడ్, బండి నరిసింగరావుగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, చిన్నరాముగౌడ్ తదితరలు పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

### ఎలుకలున్నాయని ఇల్లు తగలబెట్టలేం

పాకిస్థాన్‌లోని రెండు ప్రధాన రాజకీయపక్షాలు బాధ్యతా రహితంగా వ్యవహరించాయి.చివరికి న్యాయస్థానం కూడా అదే రీతిలో వ్యవహరించడమే ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా పరిణమించింది. ప్రపంచ దేశాలలో ఇప్పుడున్న ప్రజాస్వామిక వ్యవస్థలు గొప్పవేమీ కాదు.కానీ ప్రజాస్వామ్యానికి ప్రత్యామ్నాయం ఇంకా మెరుగైన ప్రజాస్వామ్యమే. ఇప్పుడు పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యాన్నికాపాడుకోవలసింది ప్రజలే. పాకిస్థాన్ కథ మళ్ళా మొదటికి వచ్చింది. ప్రజా ప్రభుత్వం ఐదేండ్ల ఆయుష్షు తీరక ముందే అంతమైపోవడం అక్కడ సంప్రదాయంగా మారిపోయినట్టున్నది! అయితే ఈసారి సైన్యం తెరవెనుక ఉంటే, న్యాయవ్యవస్థ తన చేతులకు బురద అంటించుకున్నది. అవినీతి కేసులో పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు వ్యతిరేకంగా తీర్పు రావడంతో ఆయన పదవిని కోల్పోక తప్పలేదు. పనామా పేపర్స్ కుంభకోణం భారీ వివాదంగా మారి నవాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని కూల్చేదశకు తీసుకుపోయింది. 2016లో పరిశోధనాత్మక పాత్రికేయుల అంతర్జాతీయ బృందం కోటి పదిహేను లక్షల డాక్యుమెంట్లను బయటపెట్టడంతో ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది ప్రముఖులు ఇరకాటంలో పడ్డారు. పనామా దేశంలోని మొస్సాక్ ఫొన్సెకా అనే లా ఫర్మ్‌కు నుంచి ఈ పత్రాలు బయట పడటం వల్ల పనామా పేపర్స్ కుంభకోణంగా పేరు పొందింది. షరీఫ్ కొడుకులు హుస్సేన్, హసన్, బిడ్డ మరియం పేర బ్రిటిష్ వర్జీనియా ఐలాండ్స్‌లో మూడు డొల్ల కంపెనీలు నమోదై ఉన్నాయనే సమాచారం ఈ పత్రాలలో ఉన్నది. ఈ కంపెనీలు రెండున్నర కోట్ల డాలర్ల మేర లావాదేవీలు జరిపాయి. లండన్‌లోని నాలుగు అపార్ట్‌మెంట్‌లను తాకట్టుగా పెట్టి లావాదేవీలు జరిపినట్టు వెల్లడికావడంతో, షరీఫ్‌పై ఆరోపణలకు లండన్ ఆస్తులు కేంద్రబిందువుగా మారాయి. పనామా పేపర్స్ విషయమై షరీఫ్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. చివరికి ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. గత ఏప్రిల్‌లో సుప్రీం కోర్టు ఉన్నత స్థాయి దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నివేదిక షరీఫ్‌కు వ్యతిరేకంగా రావడంతో షరీఫ్ ప్రభుత్వం రోజులు లెక్కపెట్టుకుంటూ గడిపింది. సుప్రీం కోర్టు తీర్పు వ్యతిరేకంగా రావడంతో షరీఫ్ ప్రభుత్వం కూలిపోయింది. పాకిస్థాన్‌లో ప్రభుత్వాలు నిలకడగా ఉండవనేది మరోసారి ధ్రువపడ్డది. రాజకీయ వ్యవస్థ అవినీతిమయంగా మారడం ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్య. ప్రజాస్వామ్యం విజయవం తం కావాలంటే అన్ని వ్యవస్థలు బాధ్యతాయుతం గా పనిచేయాలె. ప్రజలు కూడా చైతన్యవంతులై ఉండాలె. ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకుంటూనే ఈ మరింత మెరుగుపరుచుకోవడానికి ప్రయత్నం జరుగాలె. కానీ ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగులపెట్టుకోకూడదు. ఇప్పుడు పాకిస్థాన్‌లో జరిగింది అదే. గతంలో బెనజీర్ భుట్టో ప్రభుత్వం పై కూడా అవినీతి ఆరోపణలు తీవ్రమై రాజకీయ సంక్షోభం తలెత్తింది. దేశాధ్యక్షుడు బెనజీర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన తరువాత 1997 ఎన్నికలలో షరీఫ్ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచారు. బెనజీర్ ప్రభుత్వాన్ని అర్ధంతరంగా దేశాధ్యక్షుడు రద్దు చేయకుండా, పదవీ కాలం అయిపోయే వరకు వేచి ఉంటే, ప్రజలే ఓడించేవారు. అవినీతి ఆరోపణలపై నిజాయితీగా న్యాయ విచారణ జరిపించాల్సింది. కానీ అవినీతి ఆరోపణలను రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి, ప్రభుత్వాలను కూలదోయడానికి ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుంది. ఇప్పుడు కూడా షరీఫ్ కుటుంబంపై ఆరోపణలు ఉంటే న్యాయవిచారణ జరిపి శిక్షించడంలో తప్పు లేదు. ఆధారాలతో రుజువు చేయలేకపోతే ప్రజల ముందుకు వెళ్ళి ఎన్నికలలో ఓడించాలె. కానీ సుప్రీంకోర్టు స్వయంగా దర్యాప్తు జరిపించింది. పైగా ఆ దర్యాప్తు బృందంలో సైనికాధికారులను నియమించింది. ప్రధాని షరీఫ్‌కు, సైన్యానికి ఇప్పటికే అధికారం కోసం కుమ్ములాట సాగుతున్నది. పాకిస్థాన్‌లో సైన్యం అధికారాన్ని చేజిక్కించుకోవడానికి పొంచి ఉంటుందనేది తెలిసిందే. ఈ విషయం తెలిసి కూడా న్యాయస్థానం ప్రధానిపై సైనిక అధికారులతో దర్యాప్తు జరిపించకపోవలసింది. దీనివల్ల షరీఫ్‌ను తప్పు పడుతూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు విలువ లేకుండాపోయింది. ప్రజాప్రభుత్వాన్ని కాపాడవలసిన న్యాయస్థానం సైన్యానికి కొమ్ముకాసింది. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించడంలో అందరి బాధ్యతా ఉన్నది. సైనిక పాలనకు అంతం పాడి, దేశాధ్యక్షుడికి ఉన్న విశేష అధికారాలను తగ్గించి, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించే ప్రక్రియ పాకిస్థాన్‌లో ప్రారంభమైన తరువాత, దేశాధ్యక్షుడు గులాం ఇషాక్ ఖాన్ సైన్యం మద్దతుతో పార్లమెంటును రద్దు చేశారు.

## బీజేపీకి జేడీయూ షాక్

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీతో జేడీయూ పొత్తుపెట్టుకుని బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఇంతవరకు మౌనంగా ఉన్న ఆ పార్టీ సహ వ్యవస్థాపకులు శరద్ యాదవ్ ఎట్టకేలకు స్పందించారు. మహాకూటమి నుంచి వె%దొలిగి బీజేపీతో పొత్తుపెట్టుకున్న జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నిర్ణయాలపై గత కొన్ని రోజులుగా శరద్ యాదవ్ మౌనంగా ఉన్న విషయం తెలిసిందే.

సోమవారం రాజ్యసభ సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చిన శరద్‌యాదవ్ బీహార్ రాజకీయాలపై మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ఇటీవల జరిగిన పరిణామాలు దురదృష్టకరం. వాటిని నేను అంగీకరించబోను. రాష్ట్ర ప్రజలకు కావాల్సింది ఇది కాదు' అని అన్నారు.

కాగా, రెండేళ్ల మహాకూటమికి గుడ్‌బై చెప్పి.. నితీశ్ గతవారం బీజేపీతో పొత్తుపెట్టుకున్న విషయం తెలిసిందే.



దీంతో రాజీనామా చేసిన 24 గంటల్లోనే బీజేపీ మద్దతుతో మళ్లీ అధికారాన్ని దక్కించుకున్నారు నితీశ్ కుమార్. శాసనసభలో బలాన్ని నిరూపించుకుని మరోసారి సీఎం అయ్యారు.

## ఏడాది చివరికి 'ఎంఐ-17' ఒప్పందం పూర్తి



జుకోవ్‌స్కీ(రష్యా): ఎంఐ-17 మిలటరీ రవాణా హెలికాప్టర్ల కొనుగోలు ఒప్పందానికి సంబంధించి భారత్‌తో చర్చలు జరుపుతున్నట్లు రష్యా ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

ఈ ఏడాది చివరినాటికల్లా 48 ఎంఐ-17 చాపర్ల కొనుగోలు ఒప్పందం పూర్తవుతుందని తెలిపారు.

ఎంఐ-8, ఎంఐ-17 మోడల్స్‌కు చెందిన 300కు పైగా మిలటరీ హెలికాప్టర్లు భారత్ వద్ద ఉన్నాయని, మరో 48 ఎంఐ-17 హెలికాప్టర్ల కోసం రష్యాతో భారత్ చర్చలు జరుపుతోందని రోసోబోరాన్ ఎక్స్‌పోర్ట్స్ సీఈవో అలెగ్జాండర్ మైఖీవ్ తెలిపారు.

2008లో 80 ఎంఐ-17 చాపర్లను భారత్‌కు విక్రయిం చేందుకు ఒప్పందం కుదుర్చుకున్న రోసోబోరాన్ ఎక్స్‌పోర్ట్స్.. 2011-13లో వాటిని అందజేసింది. 2012-13లో మరో 71 చాపర్ల కోసం భారత్ మూడు అదనపు ఒప్పందాలు కుదుర్చుకుంది.

## చైనా శత్రుదుర్భేద్యం!

బీజింగ్: చైనా శత్రుదుర్భేద్యమైన దేశమని అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఆదివారం ధీమా వ్యక్తం చేశారు. తమపై యుద్ధానికి వచ్చే ప్రపంచంలోని ఏ దేశాన్నైనా ఓడించే సామర్థ్యం తమ ఆర్మీకి ఉందని అన్నారు. చైనా సైన్యం యుద్ధానికి సన్నద్ధంగా ఉండటాన్ని ఆయన ప్రశంసించారు. 23 లక్షల మంది సైనికులను కలిగిన చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) ప్రపంచంలోనే అతిపెద్దది.

1927 ఆగస్టు 1న మావో జెడాంగ్ నేత ృత్వంలోని చైనా కమ్యూనిస్టు పార్టీ(సీపీసీ) పీఎల్‌ఏను స్థాపించింది. అప్పటి నుంచి పీఎల్‌ఏ చైనా ప్రభుత్వం కింద కాకుండా సీపీసీ ఆధ్వర్యంలోనే పనిచేస్తోంది. తాజాగా పీఎల్‌ఏ 90వ వార్షికోత్సవం సందర్భంగా మంగోలియాలోని ఝురిహెలో భారీ పరేడ్, ఆయుధాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనను జిన్‌పింగ్ తిలకించారు. 12 వేల దళాలు, 100కు పైగా యుద్ధ విమానాలు, 600 రకాల ఆయుధాలను ప్రదర్శించారు. వీటిలో సగం ఆయుధాలు కొత్తగా రూపొందించినవే. స్వల్ప, మధ్య, దీర్ఘశ్రేణి లక్ష్యాలను ఛేదించగల ఐదు అణు, సంప్రదాయ క్షిపణులతోపాటు భారత సరిహద్దులో పరీక్షించారని చెబుతున్న కొత్త యుద్ధ ట్యాంకును కూడా ఈ ప్రదర్శనలో ఉంచారు.

ఇంకా బలమైన ఆర్మీ అవసరం..



సీపీసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కూడా అయిన జిన్‌పింగ్...సైనికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'సీపీసీ నాయకత్వం ఇచ్చే ఆదేశాలను మీరు విధిగా పాటించాలి. పార్టీ ఏం చెబితే అది చేయాలి. మనపైకి వచ్చే శత్రువు లందరినీ ఓడించగలమనే విశ్వా సం, సామర్థ్యం మన ఆర్మీకి ఉంది' అని అన్నారు. ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న క్రమంలో చైనాకు మరింత బలమైన ఆర్మీ అవసరం ఉందనీ, పీఎల్‌ఏను ప్రపంచంలోనే ఉత్తమ ఆర్మీగా మలచాలని పేర్కొన్నారు.

## ఫేస్‌బుక్‌కు చాట్‌బోట్స్ షాక్, బెదిరిపోయిన ఉద్యోగులు

శాన్‌ఫ్రాన్సిస్కో: టెక్ దిగ్గజం ఫేస్‌బుక్‌కు చాట్‌బోట్స్ (ఇంటర్నెట్ ద్వారా మనుషులతో మాట్లాడటానికి ఉపయోగించే ఒక కంప్యూటర్ ప్రోగ్రామ్) షాక్ ఇచ్చాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాంకేతికతతో ఆ కంపెనీ తయారు చేసుకున్న చాట్‌బోట్స్ .. ఫేస్‌బుక్ ఉద్యోగులు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించాయి. అంతేకాదు అవి సొంతగా అభివృద్ధి చేసుకున్న భాషలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోవడం ప్రారంభించాయి.

దీంతో అవాక్కవడం ఫేస్‌బుక్ ఉద్యోగుల వంతైంది.ఏం చేయాలో పాలుపోని చాట్‌బోట్స్ ఏఐను వెంటనే నిలిపేసింది ఫేస్‌బుక్. ఈ మేరకు ఓ అంత ర్జాతీయ పత్రిక కథనాన్ని ప్రచురించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ చాట్‌బోట్స్ ఫేస్‌బుక్ పరి శోధకుల మాట వినకుండా వాటి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించినట్లు చెప్పింది. దీంతో షాక్‌కు గురైన పరిశోధకులు వెంటనే ఆ ఏఐను నిర్వీర్యం చేశారని తెలిపింది.

అయితే, చాట్‌బోట్స్ ఫేస్‌బుక్ ఆఫీస్‌లోని కంప్యూటర్లకు ఎలాంటి హాని తలపెట్టలేదని వెల్లడిం చింది. ఫేస్‌బుక్ పరిశోధకులు డీఫాల్ట్‌గా ఇచ్చిన ఇంగ్లీష్ భాషను వదిలేసి తన సొంతగా అభివృద్ధి చేసు కున్న మరొక భాషలో సంభాషించడం మొదలుపెట్టినట్లు వివరిం చింది. పరిశోధకులు ఇంగ్లీష్‌లో మాట్లాడాలని ఏఐకు సూచిం చినా.. ఆ సూచనలను ఏఐ ఖతరు చేయలేదని వెల్ల డించింది.

## కవి సమయం

### డబ్బుకు లోకం దాసోహం

డబ్బు జబ్బు భలే ప్రమాదం
లోకమంతా డబ్బు చుట్టునే పరిభ్రమణం
డబ్బు తోనే జీవితమన్న భావన
డబ్బుంటేనే విజయమన్న ఆలోచనా ధోరణి
మానవులను మార్చేస్తోంది డబ్బు యంత్రాలుగా
అనుక్షణం డబ్బే లోకంగా బ్రతుకుతుంటే
మానవతా విలువలు, మమతానుబంధాలు
ఆప్యాయతలు, కుటుంబ విలువలు
అన్నీ అవుతున్నాయి సమాధి
డబ్బుకు లోకం దాసోహం
కాగితాల వెనుక మానవుల
స్వస్వరూపం మటుమాయం
నైతిక విలువలకు త్రిలోదకాలిచ్చి
అక్రమ మార్గాల వెంట సంపాదన బహు ప్రమాదం
ప్రతీ పైసా వెయ్యింతల కష్టాన్ని
వసూలు చేసి మరీ వెళుతుంది
సక్రమ మార్గమందు న్యాయార్జితం
లక్ష రెట్లు సుఖాన్ని తృప్తిని ఇస్తుంది
క్షణిక లోభాలకు తలొగ్గి
పేరాసతో డబ్బుకు కక్కుర్తి పడితే
అధ:మ పాతాళానికి పతనం

... కవిత రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : శుద్ధ నవమి మ.12.39; విశాఖ మ.2.06; సా.వ.6.30ల 8.16

మంగళవారం 01-08-2017

**మేషం** : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. **మిధునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది. **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.



## లక్ష్మీదేవిని పూజిస్తే.. శుక్రగ్రహ దోషాలు తొలగిపోతాయట!

### సంకీర్తన

జీవితంలో కొన్ని సమస్యలకు పరిష్కారాలు వేరే కావచ్చు. అయితే మరికొన్ని సమస్యలకు అవసరాలకు డబ్బే ప్రధానం. ధనానికి ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు, దారిద్ర్యంతో కష్టాలు అనుభవిస్తుంటే.. ఇక ఆలోచించ కుండా శుక్రవారం మహాలక్ష్మీదేవిని పూజిం చాల్సిందే.

ఆ తల్లి కటాక్షం కావాలంటే అంకితభావంతో కూడిన పూజాభిషేకాలు జరపవలసి వుంటుంది. శుక్రవారం రోజున భక్తిశ్రద్ధలతో సేవించవలసి వుంటుంది.

అందువలన అమ్మవారు ప్రీతి చెందుతుందనీ, ఫలితంగా దారిద్ర్యం తొలగి పోయి సంపదలు ప్రసాదించబడతాయని పురోహితులు అంటు న్నారు. అంతేకాదు అమ్మవారిని అర్చించడం వలన శుక్ర గ్రహ సంబంధమైన దోషాలు కూడా తొలగిపోతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబు తున్నాయి.

అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తికాకపోవడం, అవమానాలు ఎదురుకావడం, అనారోగ్యం వంటివి శు క్రగ్రహ దోషంతో ఏర్పడుతాయి. అందుచేత శుక్రగ్రహ దోషాలను తొలగించుకోవాలంటే..

లక్ష్మీపూజ తప్పనిసరి అని పండితులు అంటున్నారు. అందుచేత శుక్రవారం రోజున ఉపవాస దీక్షను చేపట్టి, అమ్మవారి ఆలయంలో...

ప్రదక్షిణలు చేయడం వలన ... పూజాభిషేకాలు జరపించడం వలన ఆశించిన ఫలితం లభిస్తుందని వారు సూచిస్తున్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# నాల్గో రోజుకు చేరుకున్న మావోయిస్టు వారోత్సవాలు

కొయ్యూరు : గత నెల 28వ తేదీన ప్రారంభమైన మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సోమవారంతో నాల్గో రోజుకు చేరాయి. వారోత్సవాలను విజయవంతం చేసేందుకు మావోయిస్టులు అనేక పథకాలు వేశారు. అయితే విఫలం చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. అదనపు బలగాలను రంగంలోకి దింపి కూంబింగ్‌లు ముమ్మరం చేశారు. ఏటా జులై 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకూ మావోయిస్టుల అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ మధ్య కాలంలో మావోలు ఆంధ్రా ఒరిస్సా సరిహద్దుల్లో ఏవోబి వరుస ఎదురు దెబ్బలు తగలడంతో వారోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులకు సమాచారం. దీంతో పోలీసులు వారోత్సవాలను వారం రోజులు ముందుగానే అప్రమత్తమయ్యారు. అటవీ ప్రాంతంతో పాటు ప్రధాన కూడళ్లు, మండల కేంద్రాల్లో నిఘా పెంచారు. మారుమూల అటవీ ప్రాంతంలో మావోల కదలికలను గుర్తించేందుకు అదనపు బలగాలను రంగంలోకి దింపి గాలింపు చర్యలను పెంచారు. ఇటు మావోయిస్టుల వారోత్సవాలను అణిచి వేసేం దుకు పోలీసుల వ్యూహం. వారోత్సవాలను విజయవంతం చేసేందుకు మావోయిస్టుల చర్యలతో గిరిజనులు భయం గుప్పెట్లో నలిగిపోతున్నారు.


కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

SVR గోల్డ్ లోన్స్
మీ బంగారాన్ని బ్యాంక్/ప్రైవేటు సంస్థలలో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును.
Contact No:
75696 87774

శ్రీ దుర్గా మల్లేశ్వర ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయం
వివాహ విషయంలో ఆటంకములు ఎన్ని సంబంధములు చూసినా కుదరకపోవుట(స్త్రీలు, పురుషులు) సంతానం లేకపోవుట, వ్యాపార విషయంలో ఆందోళనలు, ఎంత కష్టపడినా ఫలితం లేకపోవుట, సమస్యల వలన సతమతమవుట, పైన ఉదహరించిన సమస్యలకు జాతక చక్రం వేసి, నాడీ పరీక్షించి, హస్త సాముద్రికం ద్వారా మీ సమస్యలకు ఖచ్చితమైన పరిష్కారం చూపబడును. కాలసర్ప దోషం, నాగదోషం, కుజదోషం, రాహుకేతువుల పూజ, వివాహ విషయములకు, అన్ని రకముల పూజలకు సంప్రదించవచ్చును. పెళ్లిరోజు, పుట్టినరోజు, మీ ఉద్యోగ విరమణ ఇలా మరే సందర్భంలో అయిన అన్నదానం చేయు భక్తులు ముందుగా సంప్రదించినచో అతి తక్కువ ఖర్చుతో అన్నదాన కార్యక్రమం జరిపించి మరియు మీ గోత్ర నామముపై విశేష పూజ జరుపబడును.
సూచన : ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకుని రావలెను.
హైస్కూల్ గ్రౌండ్ ఎదురుగా, దేవి పీఠం, కొత్తవలస, విజయనగరం జిల్లా.
9441126714
8331827714

## మోత మోగనున్న
# రిజిస్ట్రేషన్ల ఛార్జీలు
## నేటి నుంచి అమలు

నర్సీపట్నం : రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనున్నాయి. ప్రజలు గగ్గోలు పెడతారన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏకంగా ఆస్తి విలువను సుమారు పది శాతం పెంచేందుకు సర్వం సిద్ధం చేసింది. మండలంల్లోని పలు గ్రామాలకు చెందిన ఆస్తి విలువ పది శాతం పెరగనుంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రూరల్ గ్రామాల్లో ప్రతిపాదించేందుకు రిజిస్ట్రార్ మార్కెట్ వ్యాల్యూ ఆడిటర్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్, ఎంపిడిఒలు కమిటీలుగా ఏర్పడి ఆమోదించాలి. అర్బన్ ఏరియాల్లో ఆస్తి విలువపెంచేందుకు జాయింట్ కలెక్టర్, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ వ్యాల్యూ రిజిస్ట్రార్, జెడ్పీ సిఈవోలు కమిటీగా ఏర్పడి ఆమోదించాలి. ఆస్తి విలువ పది శాతం పెంచడంతో రిజిస్ట్రేషన్ చార్జీలు అదనంగా పెరగనున్నాయి. ఇవి ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తున్నాయి. గతంలో పెంచిన చార్జీలకే రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గిపోయింది. ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా మళ్లీ ఆస్తి విలువ పెంచి రిజిస్ట్రేషన్ శాఖకు ఆదాయం పెంచుకునేందుకు ఈ ప్రక్రియను అమల్లోకి తెస్తోంది. దీంతో చలానాలు వ్యయం పెరిగి రిజిస్ట్రేషన్ చేయించుకునే వారికి అదనపు భారంగా మారనుంది.

## మానవ అక్రమ రవాణాపై
# అప్రమత్తంగా ఉండాలి
### కళాశాల విద్యార్థులకు సూచన


మాట్లాడుతున్న నర్సీపట్నం డివిజన్ ప్రతినిధి పికెఎం.హిల్డెన్

నర్సీపట్నం : మానవ అక్రమ రవాణాపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని క్రాస్ నర్సీపట్నం డివిజన్ ప్రతినిధి పికెఎం హెల్డెన్ పేర్కొన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు విద్యార్థులతో డిఎంకె జూనియర్ కళాశాల, గాయత్రి జూనియర్ కళాశాలు, షిర్డిసాయి, జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏటా 12లక్షల మంది అక్రమ రవాణా అవుతున్నారు. ఐక్య రాజ్యసమితి గుర్తించింద న్నారు. దక్షణాసియా లోనే ప్రతీ ఏటా లక్షన్నర మంది అక్రమ రవాణా బారిన పడుతున్నా రన్నారు. అంతరాష్ట్ర, అంతర్జాతీయ ముఠాలు దీనికి ప్రాతినిద్యం వహిస్తూ అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నా యన్నారు. సమావేశంలో డిఎంకె జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పసి పిల్లల నుండి నడి వయస్సు మహిళల వరకు ఈ ముఠాలు ఎవరిని వదిలిపెట్టడం లేదన్నారు. ఈ సమావేశంలో స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి పి.నాగరాజు మాట్లాడుతూ పేదరికం అమాయకత్వం, కుటుంబ పరిస్థితులు, వంచన, వేధింపులు, వివక్ష వలన కుల విభజన కారణాల పాల్గనే మానవ అక్రమ రవాణా జరుగుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రొటక్షన్ చైల్డ్ గ్రూపు, చైల్డ్ రైట్స్, అడ్వొకసీ పౌండేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## యస్‌ఎఫ్‌ఐ పిలుపు మేరకు
# విద్యార్థులు ర్యాలీ


యస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ర్యాలీగా వెలుతున్న కాలేజీ విద్యార్థులు

అనంతగిరి : మండల కేంద్రంలో విద్యా సంస్థల మౌలిక సదు పాయాల కొరకు రాష్ట్ర యస్‌ఎఫ్‌ఐ నాయకుల పిలుపు మేరకు మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో లెక్చలర్లు లేక విద్యార్థులకు భోదనలు జరుగటలేదని కనుక వెంటనే ఖాళీగావున్న లెక్చలర్లను వెంటనే భర్తీ చేయాలని కోరారు. విద్యార్థులు గవర్నమెంటు జూనియర్ కాలేజి నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతగిరి ఉప తాహశీల్దార్ మురళీధర్‌కు మరియు అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ రామన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమములో యస్‌ఎఫ్ఐ మండల అధ్యక్షులు జన్నిరాజు. యస్.కొండలరావు, వేంగడ సర్పంచ్ గిరిజన నాయకులు దీసరి గంగరాజు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘ నేత దాసరి సేవలు నిరుపమానం


దాసరి నాగేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : యుటిఎఫ్ జిల్లా అసోషియేట్ ప్రెసిడెంట్ దాసరి నాగేశ్వరరావు విద్యా రంగానికి, ఉపాధ్యాయ లోకానికి ఎనలేని సేవలు అందించారని పలువురు వక్తలు కొనియాడారు. గురందొరపాలెం ఎంపియుపి పాఠశాలలో ఆయనకు అభినందన సభ జరిగింది. ఇటీవల నిర్వహించిన బదిలీలలో ఆయన నర్సీపట్నం నుండి విశాఖపట్నంకు బదిలీ అయ్యారు. దీనిని పురస్కరించుకొని పలువురు ఉపాధ్యాయులు ఆయనకు అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూర్తి ప్రసాద్ మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా నర్సీపట్నం ప్రాంతంలో అటు విద్యా రంగానికి, ఇటు ఉపాధ్యాయ లోకానికి వెలకట్టులేని సేవలు అందించారన్నారు. ఉపాధ్యాయుల తలలో నాలుకలా ఉంటూ నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించారన్నారు. సన్మాన గ్రహీత దాసరి మాట్లాడుతూ బోధనలో నవ్యతను జోడించి తరగతి గదిలో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పరిచి ఆకర్షణీయంగా విద్యార్థులను ఆకట్టుకున్నారన్నారు. పనిచేసిన ప్రతీ పాఠశాలలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్ది ఆదర్శ ఉపాధ్యాయుడుగా పని చేశానన్నారు. ఇకపై జిల్లా కేంద్రం నుండి ఉపాధ్యాయులకు మరెన్ని సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ టీచర్ ఎంవి.రమణ మూర్తి, ఉపాధ్యాయులు చింతకాయల వెంకటప్రభాకర్, కిముడు శోభనబాబు పాల్గొన్నారు.

# అవార్డులు పొందినా మరుగుదొడ్లకు బిల్లులు రాలేదు


గురందొరపాలెంలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్డి

నర్సీపట్నం : బహిరంగ మలవిసర్జన గ్రామాలుగా మార్చేసామంటూ సర్పంచ్‌లు జిల్లాకలెక్టర్ వద్ద అవార్డులు పొందినప్పటికి గ్రామాల్లో చెంబులు పట్టుకువెళ్లటంమానలేదు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి స్థాయిలో జరగలేదు. ఘోరమైన విషయం ఏమిటంటే మూడు నెలలుగా మరుగుదొడ్లు నిర్మించిన వారికి బిల్లులు కూడా మంజూరు కాలేదు. మండలంలో గురందొరపాలెం పరిస్థితి. ఈవిధంగా గ్రామంలో 241 మరుగుదొడ్లు స్వచ్ఛభారత్ పథకం ద్వారా మంజూరయ్యాయి. అయితే మరుగుదొడ్లు నిర్మించిన ఇళ్లకు ఇప్పటికీ ఇంకా బిల్లులు చెల్లించక పోవడంతో పలు మరుగుదొడ్లు అసంపూర్తిగా పడి ఉన్నాయి. దీంతో బాధితులు అటు బిల్లులు మంజూరు కాక ఇటు నిర్మాణాలు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు అడిగితే ఇదిగో..అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని వాపోతున్నారు.

## వాటర్ క్యాన్లు పంపిణీ

రావికమతం : చోడవరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ జన్మదిన వేడుకల్లో భాగంగా రావికమతంలో టి.ఆదిమూర్తి, గరాపాటి సత్తిబాబు 20 మంది మంచినీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.సత్యదేవ్, సలీం, శంకరరావు, పి.దేవ, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీడిమామిడిలో కాండం,వేరు తొలుచు పురుగు

రావికమతం : జీడి మామిడి చెట్లకు ఆశించే కాండం, వేరుతొలుచు పురుగును సకాలంలో నివారించకుంటే చెట్టుకు ముప్పు వాటిల్లి చనిపోయే ప్రమాదం ఉందని విజ్ఞాన క్షేంద్రం ఉద్యావనశాస్త్రవేత్త ఎన్.సత్తిబాబు అన్నారు. మండలంలోపలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఈ కాండం, వేరు తొలుచు పురుగును గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటల రైతులు వీటిని గుర్తించలేక వదిలేయడంతో ఇది ఒక చెట్టు నుంచి మరో చెట్టుకు వ్యాపించి చివరకు చెట్టు చనిపోయే పరిస్థితి వస్తుందన్నారు.

జీడి చెట్లకు కాండం, వేరుతొలుచు పురుగు ఆశించినప్పుడు ఆకులు ముందు పసుపు రంగుగా, ఆపై ఎర్రగా మారి ఎండి రాలి పోతాయన్నారు. ఆపై చెట్టు నిలువునా ఎండి పోతుందన్నారు. ఈ పురుగు ఆశించిన చెట్లకు కాండం మొదలు మూడు అడుగుల ఎత్తు వరకు భూమి పైభాగంలో కనిపించే వేర్లపైన వేరు తొలుచు పురుగు గుడ్లు పెడుతుందన్నారు. ఆ తర్వాత ఇది లద్దె పురుగుగా మారి చెట్టు కాండంలోపలికి ప్రవే శించి చెట్టు కనుజులు తినడం ప్రారంభిస్తుందన్నారు. దీంతో ఆ చెట్టు నుంచి జిగురుగా బెరడు బంక కారుతుందన్నారు. ఆపై చెట్టు నుంచి రంపంపొడిలా రాలుతుందన్నారు. ఆపై చెట్టు ఏకంగా చచ్చిపోతుందన్నారు.

బెరడ చెక్కిన చోట కార్బరిల్ నాలుగు గ్రాముల మందును లీటరు నీటిలో కలపాలని, లేదా క్లోరిఫెరిపాస్ రెండు ఎంఎల్ మందు చొప్పున ఒక లీటరు నీటిలో కలిపి చెట్టు కాండం మొదట ఒక మీటరు ఎత్తు వరకూ పూర్తిగా తడిచేలా పిచికారీ చేయా లన్నారు. అలాగే కోల్‌తారు, కిరోసిన్‌ను 1:2 నిష్పత్తిలో పిచికారీచేసుకోవచ్చునని చెప్పారు. అయితే జీడిపై ఆశించే కాండం, వేరుతొలుచు పురుగులు ఆశించిన గ్రామాలలో తాము పరిశీలన చేసి గుర్తించామన్నారు. ఈ పురుగు వల్ల జరిగే నష్టంపై చాలా మంది రైతులకు వివరించామన్నారు.

# సెప్టెంబర్ నుంచి బాలామృతం


ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ చిన్మయిదేవి

నర్సీపట్నం : సెప్టెంబర్ నెల నుంచి బాలామృతం అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.చిన్మయిదేవి అన్నారు. ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు నుంచే పథకం ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందన్నారు. అలాగే టిహెచ్‌ఆర్‌ను ఈ నెల రోజులు ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లిపాల వారోత్సవాల నిర్వ హణకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. క్షేత్ర స్థాయిలో అందరికీ అవగాహన కల్పిం చేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు.

ఇప్పటికే అన్ని ప్రాజెక్టు లకు యూని ఫారాలు పంపిణీ జరిగిందన్నారు.

# పిల్లలందరికీ సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీకళ

గొలుగొండ : గ్రామాల్లోఉన్న 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి అంగన్వాడీ కార్యకర్తలు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని నర్సీపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ ఎం.శ్రీకళ అన్నారు. మండలంలో సోమవారం జోగుంపేట, ఏఎల్‌పురం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కంద్రాల్లో కార్యకర్తలకు సెక్టారు సమావేశం జరిగింది. జోగుంపేటలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పోషకాహార లోపం తీవ్రంగా ఉన్న పిల్లలు ఎవరైనా ఉంటే వారిని కార్యకర్తలు గుర్తించి ఆ లోపాన్ని నివారించే మార్గాలను వారికి సూచించా లన్నారు. లోపం అధిగమించే వరకు అంగన్వాడీ కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే కేంద్రాలకు వచ్చే గుడ్లు 50 గ్రాములు కన్నా అధిక బరువు ఉంటేనే పిల్లలకు పోషకాహారం కింద అందించాలన్నారు.

అలాగే సెప్టెంబర్ 1వ తేదీ నుండి బాలామృతం ఏడు నెలల పిల్లల నుండి మూడేళ్ల మధ్య గల చిన్నారులకు అమలు చేస్తున్నామన్నారు.

ప్రతీ కేంద్రంలోనూ ఇంగ్లీషు మాద్యంలో పిల్లలకు విద్యనందించాలన్నారు. అలాగే కృత్యాధారణ బోధన తప్పనిసరిగా పిల్లలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఒ రమణి, బ్లాక్ ప్రాజెక్టు అసిస్టెంట్ గాదం ప్రసాద్, సూపర్‌వైజర్ ఐ.సత్యవతి, అంగన్వాడీలు ఉన్నారు.

# గురందొరపాలెం రూ.3లక్షలతో మంచినీటి ట్యాంకు నిర్మాణం


నిర్మాణంలో ఉన్న మంచినీటి ట్యాంకు

నర్సీపట్నం : గురందొరపాలెంలో మంచినీటి ఎద్దడి నివారణకు రూ.3లక్షలు ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరయ్యాయని ఎంపిటిసి సభ్యురాలు రాయి శివలక్ష్మికుమారి, టీడీపీ నాయకులు రాయి పెదబాబులు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో మంచినీటి ఎద్దడి ఉన్న దృష్ట్యా అధికారులు స్పందించి పంచాయతీకి నిధులు మంజూరు చేశారన్నారు.

ప్రస్తుతం ట్యాంకు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. 5వేల లీటర్ల సామర్థ్యం గల ఈ ట్యాంకును నిర్మిస్తున్నామన్నారు. మోటారు, పంపుసెట్, పైపులైన్, కొళాయిలు అందుబాటులోకి తెస్తామన్నారు. గ్రామంలో బోర్లు పని చేయకపోవడం వలనే ట్యాంకుకు అందుబాటులో తీసుకు వస్తున్నామన్నారు.

నీటి ఎద్దడి నివారణకు మంత్రి అయ్యన్న పాత్రుడు శాశ్వత పరిష్కారం చూపిస్తారన్నారు.

## యం.ఆర్.వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలి : డా.జి.సావిత్రి

శ్రీకాకుళం: ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు యం.ఆర్.వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ ఉపసంచాలకులు డా.జి.సావిత్రి పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయ ప్రాంగణంలో యం.ఆర్.వ్యాక్సిన్ వినియోగంపై ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.

# సమాజంలో యువతదే కీలక పాత్ర
### జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్



విజయనగరం: సమాజంలో యువతదే కీలక పాత్ర అని, జాతీయ, ప్రాంతీయ చరిత్ర, భాష, సంస్కృతి, సాంప్రదాయాలపై యువతీ, యువకులు పూర్తి అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం సెట్విజ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన 500మంది యువతీ, యువకు లతో ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా యూత్ ఎక్స్ఛేంజ్ విజ్ఞాన యాత్ర బస్సును కలెక్టర్ వివేక్ యాదవ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బస్సు యాత్ర 5రోజుల పాటు అనంతపురం జిల్లాలో వుంటుందని, ఆ జిల్లాలో ప్రజల యొక్క జీవన విధానం, అక్కడి సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకోవాలని, వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధిపై అవగాహన పెంచుకొని, అక్కడ యువతతో ఆలోచనలు పంచుకోవాలన్నారు. అక్కడ పర్యాటక ప్రదేశాలను సందర్శించాలన్నారు. జిల్లాలోని యువజన సంఘాలు, ఎన్‌జిఓలు, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్‌లు చెందిన 50మంది యువతీ, యువకులతో అనంతపురం జిల్లాకు ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా యూత్ ఎక్స్ఛేంజి విజ్ఞాన యాత్రకు టీమ్ మేనేజరుగా సెట్విజ్ అకౌంటెంట్ వి.అప్పల నాయుడు వ్యవహరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో సెట్విజ్ సిఇవో సత్యనారాయన, మేనేజరు నాగేశ్వరరావు, అప్పలనాయుడు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# ఎస్.సి. వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీయస్ రిలే దీక్షలు



ఆలమూరు : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయడానికి సిఎం చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకువెళ్ళాలనే డిమాండుతో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆలమూరు మండల ఎమ్మార్పీయస్ ప్రతినిధు లు ఉండ్రాజవరపు రాజు, కొమ్ము నారాయుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని నియోజకవర్గ ప్రతినిధులు కాకిలేటి ఆశీర్వాదం, అమలాపురం ఎమ్.ఈ.ఎఫ్ అధ్యక్షుడు టి. వెంకటేష్‌లు ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ప్రభుత్వం అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకువెళ్ళి ఈ పార్లమెంటు సమావేశాలలోనే బిల్లును ప్రవేశపెట్టేలా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఈ దీక్షా శిబిరాన్ని మండల కాపు నాయకులు చల్లా ప్రభాకరరావు, మెర్ల గోపాలస్వామిలు సందర్శించి, వీరికి సంఘీభావం తెలియజేసారు. ఈ దీక్షలలో పేరారపు సత్తిబాబు, లంక వెంకట్రావు, తాతపూడి ఏలియానందం, ఉండ్రా జవరపు ప్రసాద్, దొండపాటి నాగేశ్వరరావు, తాతపూడి లక్ష్మణ రావు, ఉందుర్తి రవి, లంక సురేష్, యార్లగడ్డ సామ్యేలు తదితరులు కూర్చొన్నారు.

# విధ్యార్థులకు యూనిఫాంలు పంపిణీ



పిఠాపురం : అన్నిదానాల్లోకన్నా అన్నదానం, వస్త్రదానం కంటే మించిన దానం లేదని పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు ఎమ్.జగదీష్‌చంద్రవాసు, రజని దంపతులు జనసేన సేవదళ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్థానిక ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విధ్యార్థినీ, విధ్యార్థులకు ప్రిన్సిపల్ సాయిబాబా సమక్షంలో యూనిఫాంలు పంపిణీ చేశారు. జగదీష్ చంద్రవాసు మాట్లాడుతూ విధ్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివి ఎంతో ఉన్నత శిఖరాలకు చేరుకో వాలని ఆయన అన్నారు. ఎంతో మంది ప్రభుత్వ కళాశాలల్లోనే చదువుకుని ఉన్నతస్థాయిలో ఉన్నా రన్నారు. ప్రిన్సిపల్ సాయిబాబా మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు జగదీష్ చంద్రవాసుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవదళ్ కార్యకర్తలు సురేష్, బాలిపల్లి అనిల్, కాదా రాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవాస్ యోజనా డిడిల చెల్లింపు గడువు పొడిగించాలి

కాకినాడ : ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకంకానికి డిడి చెల్లించడానికి గడువు పొడిగిం చాలని భారతీయ జనతా పార్టీ నగర అధ్యక్షుడు పెద్దిరెడ్డి రవికిరణ్ కోరారు. లబ్ధిదారులు డిడిలు సేకరించడంలో తొలుత డిడిలు తీసుకొని ఆ తరువాత నిరాకరించి, అధికారులు గందరగోళం సృష్టించారని దీనితో లబ్ధిదారులలో అయోమ యం నెలకొందన్నారు. డిడిలు చెల్లించేందుకు ప్రతీరోజూ వందలాది మంది బారులు తీరు తున్నారని గడువు జూలై 31తో ముగియడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. కావున డిడి సమర్పించేందుకు గడువు పొడిగిం చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ గృహాల లబ్ధిదారుల ఎంపిక ఏవిధంగా జరిగింది, ఎటు వంటి పారదర్శక విధానాలు పాటించారు, దళితులకు 9శాతం కేటాయించడంలో ఆంత ర్యం, నిర్మాణ వ్యయం, చదరపు అడుగునకు ఎంత ఖర్చు పెడుతున్నారో ప్రజలకు తెలియ జేయాలన్నారు.

ఇటీవల కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ద్వారా 4లక్ష ఇళ్ళు రాష్ట్రానికి మంజూరు చేశారని వీగిని నూరు శాతం పారదర్శకంగా అర్హులైన అభ్దిదారులకు అందించే భాధ్యత ప్రభుత్వ అధికారులదేన్నారు. వీటన్నింటిపై త్వరలో కలెక్టర్, కమిషనర్‌ను కలసి చర్చించడం జరుగుతుందన్నారు.

# గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు

ఆలమూరు : మండల పరిధి గ్రామాలలో ఎన్.టి.ఆర్. గృహనిర్మాణ పథకం క్రింద ఎంపిక అయిన లబ్దిదారులలో అర్హులు, అనర్హులను గుర్తించేందుకు ఆగస్టు 4,5,7 తేదీలలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ నాతి బుజ్జి, హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబులు తెలిపారు.

ఆగస్టు 4 ఉదయం 10గంటలకు మడికి, ఆలమూరు, చొప్పెల్లలోను, మధ్యాహ్నం 2 గంటలకు చెముడులంక, జొన్నాడ, మూలస్థాన అగ్రహారంలలోను, 5వ తేదీ ఉదయం 10గంటలకు బడుగువానిలంక, నవాబుపేట, నర్సిపూడి గ్రామాలలోను మధ్యాహ్నం 2 గంటలకు చింతలూరు, పెనికేరు,కలవచర్ల గ్రామాలలోను, 7వ తేదీన ఉదయం 10 గంటలకు పెదపళ్ల, పినపళ్ల, సంధిపూడి గ్రామాలలోను, మధ్యాహ్నం 2 గంటలకు గుమ్మిలేరు, మోదుకూరు, సూర్యారావుపేట గ్రామాలలో ఆయా గ్రామపంచాయితీ కార్యాలయాల వద్ద ఈ గ్రామసభలు జరుగుతాయని వారన్నారు.

# వేమకోటి శాంతారావుకు గోల్డ్‌మెడల్, డాక్టరేట్ అవార్డు ప్రదానం



విశాఖపట్నం : నరసన్నపేట ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకు లుగా పనిచేస్తున్న వేమకోటి శాంతారావుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీని ప్రకటిం చడంతోపాటు 83-84 స్నాతకోత్సవంలో వేమకోటి శాంతారావుకు తెలుగు పిహెచ్‌డిలో త్రిపురనేని గోపిచంద్ మెమోరియల్ గోల్డ్‌మెడల్ ప్రకటించి సత్కరించారు.

శాంతారావు ఎ.యు. దూరవిద్య విభాగంలో తెలుగుశాఖలో పనిచేస్తున్న బహు గ్రంథకర్త, ప్రముఖ భాషా శాస్త్రవేత్త, సుప్రసిద్ధ విమర్శకులు, విశిష్టసాహితీవేత్త, ప్రఖ్యాత పరిశోధకులు ఆయన ప్రొఫెసర్ సిమ్మన్న సారధ్యంలో డాక్టర్ జి.వి. పూర్ణచంద్ రచనలు విశ్లేషణ అనే అంశంపై పరిశోధన చేసారు. ఈయన 40 ఏళ్ళ సాహిత్యగమనంలో వందకు పైగా గ్రంధ రచనలు సాగించిన సాహితీ భాస్వరులు, అనేకసార్లు ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు, అనితర సాధ్యంగా నిర్వహించి తెలుగుభాషోద్యమ స్ఫూర్తి రగిలించారు.

# సత్యదేవుని హుండీ ఆదాయం రూ.90,92,820



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి హుండీల లెక్కింపు సోమవారం జరిగింది.హుఔడీల ఆదాయం రు.90,92,820 వచ్చినది.గోల్డ్ 104 గ్రాములు వెండి 790 గ్రాములు మరియు విదేశీ కరెన్సీ వచ్చినది. ఈ కార్యక్రమంలో ఈవో జగన్నాధరావు ఛైర్మెన్ ఐవి రోహిత్ ఆలయ సిబ్బంది ఆలయ అధికారులు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిఫై టీచర్లను పారా టీచర్లగా నియమించాలి

యానాం : వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టుల్లో క్వాలిఫై అయిన నిరుద్యోగ టీచర్లను పారా టీచర్లగా నియ మించాలని క్వాలిఫై అయిన నిరుద్యోగ టీచర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టుల్లో అర్హతలేని, క్వాలిఫై కానివారికి పారా టీచర్లగా నియమిస్తు పాఠశాల్లో కొనసాగించడం ప్రభుత్వ నిబంధన లకు విరుద్ధం అన్నారు. బిఇడీ, సిటిసిల్లో పాసై సిటెట్, టెట్‌ల్లో అర్హత సంపాదించిన నిరుద్యోగ టీచర్లకు గత కొనేళ్లుగా అవకాశం ఇవ్వకపోవడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తుందన్నారు. యానాంలో సుమారు 48 పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీచేయడంలో జాప్యం చేయడం వలన దొడ్డిదారిన అర్హతలేనివారిని నియమిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాశాఖాధికారులు వ్యవహరిస్తు న్నారని ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో వేసిన పారా టీచర్లను వాలంటరీ సర్వీసు పేరుమీద విద్యాబోధన చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిటెట్, టెట్ క్వాలిఫై అయిన వారిని నియమిం చాలని ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారని నిరుద్యోగ టీచర్లు ఆరోపించారు. ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను తక్షణం భర్తీచేయాలని లేదా క్వాలీఫై అయిన వారిని నియమించాలని జాప్యంచేస్తే సంబంధిత విద్యాశాఖ అధికారిపై జరుగుతున్న పరిస్థితులను ఆధారాలతో సహా పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు, ముఖ్యమంత్రి వి నారాయణసామికు, విద్యాశాఖ డైరెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేయనున్నట్లు తెలిపా రు. అలాగే పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



**భూమి విలువలు రేపటి నుండి పెరగుతున్న కారణంగా రాత్రి ఏడు అయినా జనాలతో నిండిన భీమిలి రిజిస్ట్రారు ఆఫీసు కార్యాలయం**

# గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

ఆలమూరు : చొప్పెల్ల గ్రామంలో విద్యుత్ లైన్లు అస్తవ్యస్తంగా వుండుట వలన వీధి దీపాలు తరచూ మాడిపోతున్నాయని, దీంతో పంచాయితీకి అధిక నష్టం ఏర్పడుతుందని, విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా పట్టించుకోలేదని వాపోతూ వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈ మేరక సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించబడిన ప్రజావాణికి ఆ గ్రామ సర్పంచ్ మెర్ల సత్యవతి గోపాలస్వామి అందజేసారు. ప్రజావాణికి ఈ అర్జీలతోపాటు మరో 5 అర్జీలు మండల పరిధి పలు గ్రామాల నుండి వృద్ధాప్య పెన్షన్లు కోరుతూ-4, రేషనుకార్డు కోరుతూ-1 అర్జీ అందాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోరుతూ ఎంపిడిఓ నాతి బుజ్జి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఎంఈఓ ఐ.రాజేశ్వరరావు, మండల ఇంజనీరింగ్ అధికారి లీలా మనీషా, హౌసింగ్ ఏఈ ఎస్.జేజిబాబు, వెలుగు ఏపిఎమ్ ఎమ్.సాంబశివరావు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పినకోట పంచాయతీ ఆర్థిక లావాదేవీల భాద్యత పంచాయతీ విస్తరణ అధికారికి అప్పగింత

అనంతగిరి : మండలంలో పినకోట పంచాయతీ నిధులు దుర్వినియోగంపై గ్రామసర్పంచ్ శ్రీమతి కూర్ప శాంతి మరియు పంచాయతీ కార్యదర్శిపై గతంలో పినకోట పంచాయతీ జన్మభూమి కమిటి సభ్యుడు మరియు ఒకటవ వార్డు మెంబరు పంచాయతీ ఉపాద్యక్షుడు జాకీరు అప్పలకొండ పిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి వి కృష్ణ కుమారి విచారణ జరపి గ్రామపంచాయతీలో సి సి కాలువలు, సి సి రోడ్లు వేయకుండా మరియు పి హెచ్ సి మెటీరియల్స్ ఎలక్ట్రికల్ సామాన్లు కొనకుండా సుమారు పదిలక్షల రుపాయలు స్వాహ చేసియున్నారని సదరు దుర్వినియోగమునకు సహకరించిన పంచాయతీ కార్యదర్శి పై తగుచర్యలు తీసుకోవలసినదిగా నిభందనలకు విరుద్దంగా కరెంటుహెల్పర్ జీతం 3200.00, స్వీపరు జీతం 3200.00 రుపాయలు గ్రామపంచాయతీ సాదారణ నిధులనుండి చెల్లించుట. 2016-2017 66550.00 రుపా యలు పారిశుధ్య పనులు, డంపింగ్ చేయు నిమిత్తం నిధులు ఖర్చు చేసారని. పి హెచ్ సి మెటీరియల్ కంప్యూటర్ ఆపరేటర్ బ్లీచింగ్ పినాయిల్ మరియు లైమ్‌పౌడరు కొనుగోల్లు నిమిత్తం పైనిధులుకు సంబందించి ఎటువంటి పంచాయతీ తీర్మానములు లేకుండా అధికారుల అనుమతులు లేకుండా నిధులు దుర్విని యోగం జరిపిన దృష్ట్యా ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య రిలీఫ్ తేదీ 20.1.1995 నిబంధన 42(1)2. అనుసరించి పినకోట సర్పంచ్ కూర్పాశాంతి వారి నిధుల ఉపసంహరణ అధికారముపై ఎందుకు ఆంక్షలు విధించరాదో తెలియపరచవలసినదిగా సంజాయషీనోటీసు జిల్లా పంచాయతీ అదికారి జారీచేసారని అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ రామన్ తెలిపారు

# పార్టీని విస్తరింప చేయాల్సిన బాధ్యత మనందరిది

## ఆర్థిక మంత్రి యనమల



పిఠాపురం : తెలుగు దేశం పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే బాధ్యత మనందరిపైనా ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి యనమల రామకృష్ణుడు కార్యకర్తలకు, నాయకులకు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక రాజుగారి కోటలో ఉన్న రెడ్డిరాజా ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం మరియు పిఠాపురం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.

ఆర్థిక కష్టాలను ఎదుర్కోంటున్న ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ విషయాల్లో ముందున్నదన్నారు. 13 జిల్లాల్లో కరువు ప్రాంత మండలాలు ఉన్నాయని వాటిని తీర్చిదిద్ది రాష్ట్రాన్ని కరువులేని ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. అప్పుచేసైనా అభివృద్ధి చేస్తామని, రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. రూ.23 కోట్లను ఇరిగేషన్‌కోసం ఖర్చు చేసినట్లు తెలిపారు. పోలవరం, పురుషోత్తపట్నం, పట్టిసీమ తమ ప్రభుత్వ కలల ప్రాజెక్ట్‌లుగా ఆయన చెప్పుకున్నారు. మెనిఫెస్టోలో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీపై సన్నహాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షం పట్ల కార్యకర్తలందరూ అప్రమత్తంగా ఉండాలని, 2019లో కూడా టిడిపీదే అధికారమని అన్నారు. వై.యస్.జగన్‌మోహన్ రెడ్డికి నూకలు చెల్లాయని 11 ఛార్జ్ షీటులు ఉన్న వ్యక్తి ప్రతిరోజు కోర్టుకు వెళ్ళే పరిస్థితి ఉందని ఆ కారణం చేతే ప్రధాని మోడీ కాళ్ళపై పడ్డారని కేసుల నుంచి బయటపడేందుకే యాగాలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇకపై రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆయా నియోజకవర్గాల్లో ప్రతినెల సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యాక్షుడు, జిల్లా ఇంఛార్జ్ మంత్రి కిమిడి కళా వెంకట్రావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు నామన రాంబాబు, జడ్పీ ఛైర్మన్ జ్యోతులు నవీన్, శాసన మమండలి డిప్యూటి ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యేలు ఎస్.వి.వి.యస్.యన్. వర్మ, వనమాడి వెంకటేశ్వరావు, పిల్లి అనంతలక్ష్మీ సత్తిబాబు, వేగుళ్ళ జోగేశ్వర్రావు, వరుపుల సుబ్బారావు, జ్యోతు ల నెహ్రూ, గొల్లపల్లి సూర్యారావు, తోట త్రిమూర్తులు, గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వర్రావు, మాజీ ఎమ్మెల్సీ కలిదిండి చైతన్యరాజు, పిఠాపురం మున్సిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, వైస్ ఛైర్మన్ పిల్లి చిన్నా, గుడా డైరెక్టర్ పిల్లి రవి, పలువురు కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసిలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సమావేశమైనా... అసెంబ్లీ సమావేశమైన వారిద్దరికీ ఒక్కటే. ఎంతో సీరియస్‌గా సమావేశం జరుగుతున్నా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ సత్తిబాబు దంపతులు సమావేశం హాలులో హాయిగా కునుకుతీసారు.

# సినారె గొప్ప సాహితీవేత్త

## పరిపాలనాధికారి దవులూరి



యానాం : భారతీయ భాషల్లో తెలుగు సాహిత్య రంగంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత పద్మభూషణ్ డాక్టర్ సి నారాయాయణరెడ్డి గొప్ప సాహితీవేత అని పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు అన్నారు. సోమవారం ఉదయం డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రభుత్వం ఆర్ట్స్ కళాశాలలో కవిసంధ్య, సాహిత్య సాంస్కృతిక సంస్థ సంయుక్తంగా నిర్వహించిన డాక్టర్ సి నారాయాణరెడ్డి 87వ జయంతితోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి సినారె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి జ్యోతిప్రజ్వలన చేసి సభను ఉద్దేశించి మాట్లాడారు. యానాం అటు తెలంగాణకు, ఆంధ్రాకు చెందకపోయినప్పటికీ ఓ గొప్ప తెలుగు లెజెండగా కీర్తికెక్కిన డాక్టర్ సినారె జయంతి చేయడం చాలా శుభపరిణామన్నారు. ఆయన సాహితీ రంగంలో చేసిన సేవలను యువత స్ఫూర్తిగా తీసుకొని కీర్తి గడించా లన్నారు.

ఈ సభలో కవిసంధ్యా అధ్యక్షులు డాక్టర్ శిఖామణి మాట్లాడుతూ ప్రచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు కవిత్వం మనిషిని సంస్కరిస్తుందని అ క్రమంలో డాక్టర్ సినారె సృజించిన కవిత్వం మనిషిలో ఉన్నతీకరించే దశలో కొనసాగిందన్నారు. బహుముఖ ప్రజ్ఞగల నారాయణరెడ్డి 18 ప్రక్రియాల్లో దాదాపు 100 గ్రంధాల వరకు రచించారన్నారు. ఈ సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ జయరాజ్ డానియల్ మాట్లాడుతూ సినారె ఒక తెలుగులోనే కాదు భారతీయ భాషల్లో గొప్ప లెజెండ్ అని కొనియాడారు. కవిత్వానికి ఒకేభాష ఉండదని కవిత్వం విశ్వభాషని తెలుగులో మాట్లాడుతూ కవితలో చదువుతూ ప్రసంగించారు. కవిసంధ్యా సాహితీ సాంస్కృతి సంస్థ అధ్యక్షులు దాట్ల దేవదానం రాజు మాట్లాడుతూ డాక్టర్ సినారె వంటి గొప్ప సాహితీవేతతో అనుబంధం కలగడం గొప్ప అదృష్టమని ఈ అవకాశాన్ని కల్పించిన నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో ప్రముఖ కవి డాక్టర్ రెంటాల శ్రీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ సినారె సినీ గీతాలపై మాట్లాడిన మణిబాబు తమ ప్రసంగాలతో సభికులను ఆకట్టుకున్నారు. ఈ సభలో కవి మధునాపంతుల సత్యానారాయణ మూర్తి, జి. సుబ్బారావు, విఎస్ఆర్ఎస్ సోమయాజులు, డాక్టర్ పరుగు భాస్కరరెడ్డి, బి. శ్రీవీరనాగప్రసాద్, తదితరులు ప్రసంగించారు.

# చిత్రభాను

## అకారణంగా తిడుతున్నారు

### బాధతో సంపూ



'బిగ్ బాస్' ఇంటి పరిస్థితులను తట్టుకోలేక తనంతట తానుగా బయటకు వచ్చిన సంపూర్ణేష్ బాబుపై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. కొందరైతే ఆయన్ను తీవ్రంగా దూషించడం మొదలు పెట్టారు. ఈ పరిణామాలపై సంపూర్ణేష్ బాబు స్పందించారు. ముందుగా నన్ను ఇంతకాలం ఆదరించిన నా ప్రేక్షక దేవుళ్ళకి, అందరి హీరోల అభిమానులకి చేతులెత్తి నమస్కరిస్తూ.....వారికి కృతజ్ఞతలు క్షమాపణలు చెప్తున్నాను. మనకి కష్టమొచ్చినప్పుడు, మనం భుజం తట్టిన వాడే నిజమైన హీరో. మానసిక సంఘర్షణకి గురి అయినప్పుడు నన్ను ఇంతటి ప్రేమకి పాత్రుడిని చేసిన రియల్ బిగ్ బాస్ మా "తారక్" అన్న కు సదా రుణ పడి వుంటాను. అంటూ సంపూర్ణేష్ బాబు ఫేస్ బుక్ పేజీలో ఓ పోస్టు పెట్టారు. నా మనసులో భావాలు ఇక్కడ చెప్తున్నాను. ఎక్కువ మంది బిగ్ బాస్‌లో నా నిష్క్రమణ తర్వాత నన్ను అర్థం చేసుకున్నారు. అయితే కొందరు అకారణంగా సోషల్ నెట్వర్కింగ్‌లో దూషించటం బాధ కలిగించింది' అని సంపూ తెలిపారు. 'బిగ్ బాస్ ఇంటి నుండి పిరికితనం వల్లో, మరో కారణం చేతనో రాలేదు. నేను బయటకు రావడానికి కారణం "క్లాస్ట్రోఫోబియా". ఒక రూమ్‌లో బాధించబడినప్పుడు, ఒక రకమైన, అందునా పూర్తిగా నాకు స్పృహ లేని స్థితిలో, ఆర్థికంగా, చట్టపరంగా చర్యలు వుంటాయని తెలిసినా బిగ్ బాస్ నుంచి నిష్క్రమించటం జరిగింది' అని సంపూ తెలిపారు. 'ఇది కేవలం పిరికితనంతో చేసిందిగా భావించి, నేను నటించే నా వృత్తికి లింక్ పెట్టటం చాలా బాధ కలిగింది. దూషణలు నాకు కొత్త కాదు. నటించడం ఈ జన్మకు దొరికిన అదృష్టం. నేనెప్పుడూ సమాజానికి సేవ చేస్తూ మీతో కలిసి వుండాలని కోరుకుంటున్నాను' అని సంపూ వ్యాఖ్యానించారు.

## ప్రియాంక కామెడీ సిరీస్!



ప్రస్తుతం హాలీవుడ్ చిత్రసీమపై దృష్టిపెట్టింది ప్రియాంకచోప్రా. అక్కడ మంచి అవకాశాల్ని సొంతం చేసుకుంటూ సత్తా చాటుతున్నది. ఇటీవల విడుదలైన బేవాచ్ సినిమాతో హాలీవుడ్ ప్రేక్షకుల మనసుల్ని గెలుచుకున్న ఈ సుందరి తాజాగా ఓ టీవీ సిరీస్ నిర్మాణానికి సిద్ధమవుతున్నది. బాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా చెలామణి అయిన మాధురిదీక్షిత్ జీవిత కథ ఆధారంగా ఈ కామెడీ టీవీ సిరీస్‌ను తెరకెక్కించబోతున్నారు. దీనికి మాధురిదీక్షిత్, ప్రియాంకచోప్రా సంయుక్త నిర్మాతలు. బాలీవుడ్ రచయిత శ్రీరావ్ ఈ టీవీ సిరీస్‌కు స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. మాధురిదీక్షిత్ సినీ ప్రయాణాన్ని హాస్యప్రధానంగా ఈ సిరీస్‌లో ఆవిష్కరించబోతున్నారు. అమెరికాలో పాపులర్ టీవీ షో క్వాంటికో ద్వారా చక్కటి ప్రజాదరణ సొంతం చేసుకున్న ప్రియాంకచోప్రా తాజాగా టీవీ సిరీస్‌కు నిర్మాతగా మారడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వచ్చే ఏడాది ద్వితీయార్థం నుంచి ఈ సిరీస్‌ను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## హాట్‌హాట్‌గా పిచ్చెక్కిస్తున్న అమీ జాక్సన్..



వరుస చిత్రాల్లో నటిస్తున్న అమీ జాక్సన్ ప్రస్తుతం గ్రీక్‌లోని మైకోనోస్ దీవుల్లో విహార యాత్ర చేస్తున్నది. బిజీ బిజీ షెడ్యూళ్ల నడుమ కాస్త విరామం దొరకడంతో తన స్నేహితురాలితో కలిసి మైకోనోస్ దీవుల్లో ఎంజాయ్ చేస్తున్నది. బికినీ దుస్తుల్లో హాట్ హాట్‌గా దిగిన తన ఫొటోలను ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం అమీ జాక్సన్ ఫొటోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. అందాల తార అమీ జాక్సన్ ప్రస్తుతం పలు భాషల్లో నటిస్తున్నది. ఇండో-ఆంగ్ల ప్రాజెక్ట్ బూగీ మ్యాన్ చిత్రంలో నటిస్తున్నది. ఈ చిత్ర షుటింగ్ దాదాపు పూర్తి కావొచ్చింది. పలు చిత్రాల నటిస్తున్న అమీ జాక్సన్ ఇటీవల మైకోనోస్ దీవుల్లో తన స్నేహితురాలు జారా జోఫనీతో ప్రత్యక్షమైంది.

## మల్టీ స్టారర్ చిత్రంలో వెంకీ, రానా..



టాలీవుడ్‌లో దగ్గుబాటి ఫ్యాన్స్‌కు శుభవార్త. బాబాయి వెంకటేష్, అబ్బాయి రానా దగ్గుబాటి ఒకే చిత్రంలో నటించనున్నారనే వార్త ఫిలింనగర్‌లో ప్రచారం జరుగుతున్నది. తమిళంలో విజయవంతమైన చిత్రానికి రీమేక్‌గా రూపొందుతున్న సినిమాలో వెంకీ, రానాలు కనిపించనున్నారు. మల్టీ స్టారర్ చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో మరోసారి అగ్రహీరోలు ఒకే చిత్రంలో కనిపించడం శుభపరిణామని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. తమిళంలో విక్రమ్ వేద అనే చిత్రం సంచలన విజయం దిశగా వెళ్తున్నది. ఆర్ మాధవన్, విజయ్ సేతుపతి నటించిన ఈ చిత్రం బ్రహ్మాండమైన వసూళ్లను సాధిస్తున్నది. వీరిద్దరి నటనకు తమిళ ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెలుగు రూపొందించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని, ఈ సినిమాలో వెంకటేశ్, రానా నటించనున్నారనేది తాజా సమాచారం. ఈ చిత్రం కోసం రానా దగ్గుబాటి, వెంకటేశ్‌ను సంప్రదించాం. వారితో సంప్రదింపులు జరుపుతున్నాం. తమిళంలో ఆర్ మాధవన్ పోషించిన పాత్రను వెంకటేశ్, విజయ్ సేతుపతి నటించిన పాత్రకు రానాను అడుగుతున్నాం. విక్రమ్ వేద చూసిన తర్వాత మా మొదటి చాయిస్ వారేనని భావించాం అని ఓ చిత్ర యూనిట్ పేర్కొన్నది.




## ప్రియుడితో హంగామా!



చెన్నై సోయగం శృతిహాసన్ గత కొంత కాలంగా లండన్‌కు చెందిన థియేటర్ ఆర్టిస్ట్ మైఖేల్ కోర్సల్‌తో డేటింగ్ చేస్తున్నదని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ వార్తల్లో నిజం లేదని, అతనెవరో నాకు తెలియదని వివరణ ఇచ్చిన శృతిహాసన్ ఇటీవల ముంబైలో ప్రియుడు మైఖేల్ కోర్సల్‌తో కలిసి హంగామా చేయడం ప్రస్తుతం బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. టిగ్మాన్షు దుల్హియా దర్శకత్వంలో రూపొందించిన రాగ్ దేష్ సినిమా పివ్యూని ఇటీవల ముంబైలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రియుడు మైఖేల్‌తో కలిసి హాజరైన శృతిహాసన్ అక్కడికి వచ్చిన వారందరిని ఆశ్చర్యపరిచింది. కార్యక్రమం అనంతరం శృతి, ప్రియుడు మైఖేల్ చేయి చేయి పట్టుకుని బయటికి రావడం విశేషం. ఓ మ్యూజిక్ కాన్సెర్ట్ కోసం కొన్నేళ్ల క్రితం లండన్ వెళ్లిన శృతికి ఓ స్నేహితురాలి ద్వారా మైఖేల్‌తో పరిచయం ఏర్పడిందని, అది ప్రేమగా మారిందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. శృతిహాసన్ మాట్లాడుతూ నా వ్యక్తిగత జీవితం గురించి ప్రతి ఒక్కరికీ చెప్పాల్సిన అవసరం నాకు తేదు. వ్యక్తిగత విషయాల్ని రహస్యంగా ఉంచడానికే ఇష్టపడతాను. ఎవరో ఏదో అన్నారని ప్రతీ విషయానికి స్పందించను అని తెలిపింది. కాటమరాయుడు తరువాత హిందీ చిత్రాలపై దృష్టిపెట్టిన శృతిహాసన్ తాజాగా టిగ్మాన్షు దుల్హియా దర్శకత్వంలో రూపొందనున్న యారా చిత్రానికి ఓకే చెప్పేసింది. 1945 నాటి పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి రానుంది.

## కల్యాణ్‌రామ్ కొత్త చిత్రం షురూ!



కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. జయేంద్ర దర్శకుడు. మహేష్ కోనేరు సమర్పణలో ఈస్ట్‌కోస్ట్ ప్రొడక్షన్స్, కూల్ బ్రీజ్ సినిమాస్ పతాకాలపై కిరణ్ ముప్పవరపు, విజయ్‌కుమార్ వట్టికూటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి హీరో ఎన్టీఆర్ క్లాప్ నివ్వగా, శ్యామ్ ప్రసాదరెడ్డి కెమెరా స్విఛాన్ చేశారు. దర్శకుడు క్రిష్ గౌరవ దర్శకత్వం వహించారు. నటుడు హరికృష్ణ స్క్రిప్ట్‌ని అందించారు. ఈ సందర్భంగా కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ మహేష్ కోనేరు మా కుటుంబ సభ్యుడితో సమానం. తనతో గత రెండేళ్లుగా కలిసి ప్రయాణిస్తున్నాను. ఈ సినిమా నేను చేయడానికి కారకుల్లో అతను ఒకరు. గత 13ఏళ్లుగా విభిన్నమైన చిత్రాలు చేస్తూనేవున్నాను. ఎంత డిఫరెంట్ సినిమా చేసినా అందులో కమర్షియల్ అంశాలు వుంటూనే వున్నాయి. జయేంద్ర చెప్పిన కథ వాటన్నింటికి భిన్నంగా అనిపించింది. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ చేయాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్నాను. అది ఈ సినిమాతో కుదిరింది. పి.సి.శ్రీరామ్‌తో కలిసి పనిచేయడం గౌరవంగా వుంది. ఇందులో కొత్త కల్యాణ్‌రామ్ ని చూస్తారు అన్నారు. మహేష్ కోనేరు మాట్లాడుతూ పాత్రికేయులలో ఒకడిగా మెలిగిన నేను ఈ సినిమాతో నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతున్నాను.



# గీతం 'వర్సిటీకి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

## గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి



సాగర్‌నగర్: జాతి గర్వించదగ్గ మానవ వనరులను తీర్చిదిద్దటానికి గీతం విశ్వవిద్యాలయం ప్రాధాన్యతనిస్తుందని దీనికి గాను రానున్న కాలంలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సంస్థలతో కలసి పని చేయాలని గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి పిలుపునిచ్చారు. గీతం విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ డైరక్టర్‌గా పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ వి.కె.కుమార్ గౌరవార్థం సోమ వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్ వంటి కోర్సులలో విశ్వవ్యాప్తంగా వస్తున్న మార్పులను దేశంలోని యువతరానికి అందించినప్పుడే వారు పోటీని తట్టుకుని నిలవగలుగుతారని డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి అభిప్రాయపడ్డారు. బోధనతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యతను ఇవ్వడం, పరిశ్రమల అవసరాలను గుర్తించి కోర్సులలో మార్పులు చేయడం అవసరమని పేర్కొన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ అనేది కోర్సులలో అంతర్భాగంగా ఉన్నప్పుడే యువతకు అవకాశాలు పెరుగుతాయని గుర్తించాలన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ప్రాంగణాలను వివిధ రాష్ట్రాల విద్యార్థులను ఆకర్షించే విధంగా ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తామన్నారు. ప్రొఫెసర్ వి.కె.కుమార్ మార్గదర్శకంలో గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిందని ప్రశంసించారు. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ పదవీ విరమణ పొందినప్పటికి ప్రొఫెసర్ వి.కె.కుమార్ సేవలను గీతం విశ్వవిద్యాలయం ఉపయోగించుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి చేతులు మీదుగా ప్రొఫెసర్ వి.కె.కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ఫైనాన్స్ అధికారి కె.వి.గుప్తా, సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# దిక్కుతోచని స్థితిలో కోహ్లీ, శాస్త్రి



హైదరాబాద్: శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. దీంతో మూడు టెస్టు మ్యాచ్‌ల సిరిస్‌లో 1-0తో ముందంజలో ఉంది. లంకపై తొలి టెస్టు గెలిచిన ఆనందం కెప్టెన్ కోహ్లీతో పాటు కోచ్ రవిశాస్త్రికి ఎక్కువ సేపు నిలవలేదు. వీరిద్దరికీ ఇప్పుడు కొత్త తలనొప్పి వచ్చి పడింది. రెగ్యులర్ ఓపెనర్ కేఎల్ రాహుల్ జ్వరం కారణంగా గాలే టెస్టుకు దూరమైన సంగతి తెలిసిందే. అతడి స్థానంలో అభినవ్ ముకుంద్.... ధావన్‌తో కలిసి బరిలోకి దిగాడు. ధావన్ తన మార్క్ షాట్లతో అలరిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అభినవ్ ముకుంద్ తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనప్పటికీ... రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ నుంచి సహకారం లభించకున్నా ముకుంద్ 81 పరుగులు చేశాడు. ఇక పుజారా, కోహ్లీ సెంచరీలతో చెలరేగారు. రహానే కూడా నిలకడ ఆడుతుండటంతో టాప్-4 బ్యాట్స్‌మెన్ ఫామ్‌లోకి రావడం జట్టుకి వరంగా మారింది.

దీంతో ఆగస్టు 3 నుంచి కొలంబో వేదికగా జరగనున్న రెండో టెస్టు మ్యాచ్‌కి ఓపెనర్లుగా ఎవరిని ఎంచుకోవాలో తెలీని పరిస్థితిలో ఉన్నారు కెప్టెన్ కోహ్లీ, కోచ్ రవిశాస్త్రి. జ్వరం నుంచి కోలుకొని ఓపెనర్ లోకేశ్ రాహుల్ రెండో మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చాడు. దీంతో ముకుంద్, ధావన్‌లలో ఎవరో ఒకరికే అవకాశం దక్కనుంది. తొలి టెస్టు విజయం తర్వాత మీడియా సమావేశంలోనూ కోహ్లీ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'ఇదో క్లిష్టమైన సమస్య. ఇప్పుడు నలుగురు ఓపెనర్లు మంచి జోరుమీదున్నారు. ధావన్ మెల్‌బోర్న్ పోదామనుకున్నాడు.

కానీ 190 బాదాడు. జీవితంలో ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఇదో తలనొప్పి వ్యవహారమే అయినా మంచి నిర్ణయమే తీసుకుంటాం. మిగతా వాళ్లు పరిస్థితిని అర్థం చేసుకుంటారు. ముగ్గురు నలుగురు ఓపెనర్లు ఉన్నా ఇద్దరికే కదా అవకాశం' అని కోహ్లీ చెప్పాడు.

### ప్రపంచా శాంతికి మహాత్మగాంధీ కృషి

# అనిర్వచనీయం

#### మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కె.రామ మోహన రావు



ఆంధ్ర విశ్వవిద్యాలయం: ప్రపంచ శాంతికి, అహింసాయుత సమాజ స్థాపనకు మహాత్మ గాంధీ విశేష కృషిచేసారని ఏయూ మాజీ రిజిస్ట్రార్, ఏయూ ఆర్ట్స్, కామర్స్ కళాశల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ జర్నలిజం విభాగం సమావేశ మందిరంలో జర్నలిజం విభాగం, గాంధీ అధ్యయన కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన ఒక రోజు సదస్సు 'గాంధియన్ ఎప్రోచ్ టు రూరల్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞావంతునిగా, ప్రజల నాయకుడిగా మహాత్ముడు నిలుస్తారన్నారు. గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఏ.బి.ఎస్.వి రంగారావు మాట్లా వివిధ రాష్ట్రాలకు చెందిన వందమంది ప్రతినిధులు సదస్సులో విభిన్న కోణాలలో గాంధీ ఆలోచన, అనుసరణ విధానాలపై తమ పత్రాలను అందించడం జరిగిందన్నారు.

# ఒలింపిక్స్‌లో క్రికెట్.. ఇండియా చేతుల్లోనే..!




ముంబై: పప్రంచవ్యాప్తంగా ఎంతో ఆదరణ ఉన్న స్పోర్ట్స్‌లో క్రికెట్ కూడా ఒకటి. అయినా ఇప్పటికీ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు మాత్రం స్థానం దక్కలేదు. చివరిసారి 1900లో పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు దక్కింది. మళ్లీ ఇన్నాళ్లకు 2024 ఒలింపిక్స్‌లో టీ20 క్రికెట్‌కు స్థానం కల్పించాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) భావిస్తున్నది. ఇదే విషయాన్ని ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) ద ృష్టికి తీసుకెళ్లింది. అయితే ఐవోసీ మాత్రం క్రికెట్ ఆడే ప్రముఖ దేశాలు ఓకే చెబితేనే బిడ్డింగ్ వేయాలని స్పష్టంచేసింది.

# సేవింగ్స్ ఖాతాలపై వడ్డీరేటు తగ్గుదల

న్యూఢిల్లీ: ఎస్‌బిఐ తన ఖాతాదారులకు మరోసారి షాకిచ్చింది. పొదుపు ఖాతాలపై చెల్లించే వడ్డీని తగ్గించింది. వడ్డీరేటును 0.5 శాతం నుండి (50 బేసిస్ పాయింట్లు) కోత పెట్టింది. ఈ రేట్లు తక్షణమే అమల్లోకి వస్తాయని ఎస్‌బిఐ ప్రకటించింది.

ఇటీవలనే వివిద మెచ్యూరిటీ టర్మ్ డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేటును 50 పాయింట్ల మేరకు తగ్గించింది ఎస్‌బిఐ. సేవింగ్స్ ఖాతాలపై వార్షిక వడ్డీ రేటను 0.5 శాతం తగ్గిస్తున్నట్టు ఎస్‌బిఐ ప్రకటించింది.

రూ. కోటివరకు ఉన్న సేవింగ్స్ డిపాజిట్లపై గతంలో 4శాతం వడ్డీ ఇస్తుండగా ఇప్పుడు దాన్ని 3.5 శాతానికి తగ్గించినట్టు బ్యాంకు ప్రకటించింది. రూ. కోటికిపైగా ఉంటే మాత్రం 4 శాతం వడ్డీని మాత్రమే వడ్డీని ఇవ్వనుంది.

ద్రవ్యోల్బణ రేటు తగ్గడం వల్లే వడ్డీ రేట్లను తగ్గించినట్టు ఎస్‌బిఐ ప్రకటించింది. మరో వైపు వడ్డీరేట్లను తగ్గించినట్టు ప్రకటించడంతో బుల్ మార్కెట్‌లో ఎస్‌బిఐ షేర్ 4 శాతం లాభాలతో ట్రేడ్ అవుతోంది.

ఒకవైపు ప్రైవేట్ బ్యాంకులన్నీ 6 శాతం వడ్డీని అందిస్తున్నాయి. ఎస్‌బిఐ మాత్రం ఇప్పటికీ 4 శాతం వడ్డీని మాత్రమే ఇస్తోంది. దీనిపై కూడ కోత పెట్టడం గమనార్హం.




# పేదల వైద్యుడు డాక్టర్ కె.కె.వి.ఎ.

## జన్మదినానికి బారీగా తరలివచ్చిన ఆత్మీయులు



అనకాపల్లి: డాక్టర్ కెకెవిఎ నారాయణరావు ... ఉరఫ్ పేదల వైద్యుడు, నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం తపించే వక్తి, పట్టణంలోని కళ్యాణి నర్సింగ్‌హోం ఏర్పాటు చేసి ఎందరికో ప్రాణదానం చేసిన వ్యక్తిగా అందరికీ సుపరిచితులు ఆదివారం ఆయన జన్మదినం జరిగిన తీరు చూస్తే జనధారణ, ఆత్మీయులు ఆదరణ, అర్థం అవుతుంది. సుమారు 3వేల మంది నియోజకవర్గం నలుమూలల నుండి పూడిమడక రోడ్‌లోని నర్సింగ్‌హోమ్ కి వచ్చి శుభాకాంక్షలు తెలియజేసారంటే ఆయనకి ఉన్న అభిమానుల ఆదారణ, తెలియజేస్తుంది. పౌర్నమి సేవా సంస్థ స్థాపించి ఇప్పటికీ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న డాక్టరు జన్మదినం సందర్బంగా 5వందల మందికి ఉచితంగా థైరాయిడ్, లివర్ (కాలేయం) వైద్య పరిక్షలు, రక్త పరిక్షలు నిర్వహించడం, ఆయన దాత్రత్వానికి అద్దం పట్టింది. థైరాయిడ్ పరిక్ష నిర్వహిస్తే 500, లివర్ (కాలేయం) పరిక్ష నిర్వహిస్తే 600 రూపాయలు ఖర్చు చేయాల్సిందే. అది పేదలకు భారమే. అలాంటి పరిక్షలను ఉచితంగా నిర్వహించి, పేదల వైద్యుడయ్యారు అనటంలో సందేహం లేదు. అలాగే జన్మదినాన్ని ఆర్భాటంగా చేయలేదు. ఆయన తండ్రి 6 నెలల క్రితం మృతిచెందడమే కారణం. అయినా పెద్ద యెత్తున అభిమానులు మిత్రులు, ఆత్మీయులు సన్నిహితులు, శ్రేయోభిలాషులు, పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలతో ముంచెత్తారు. అంతేకాదు ఆయనతో ఆత్మీయతను పంచుకున్నారు. అలాగే ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణరావు, డాక్టర్ నారాయణరావు దంపతులని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి అభిమానులు శుభాకాంక్షలు తెలియచేయడానికి వస్తున్నవారితో సందడిగా నర్సింగ్‌హోమ్ కనిపించింది. ఏ కార్యక్రమం చేసిన ఆ కార్యక్రమానికి వన్నె తెచ్చే డాక్టర్ కెకెవిఎ అందరివాడు అని, జన్మదిన వేడుక నిరూపించింది. పదవులు ఇచ్చేది కొందరికే అయితే ఆ పదవులకు వన్నె తెచ్చే వ్యక్తి డాక్టర్ అనక తప్పదు. నిరంతరం పేదల పక్షపాతిగా తపించే నారాయణరావు భవిష్యత్‌లో మరెన్నీ పుట్టినరోజులు జరుపుకోవాలని, ఎన్నెన్నో పదవులు అలంకరించాలని, అభిమానుల ఆకాంక్ష.





రుషీకేశ్ విశాఖ శ్రీ శారదాపీఠం శాఖా భవనంలో చాతుర్మాస దీక్షలో ఉన్న షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామిని దర్శించుకుని ఆశీస్సులు గైకొన్న ఉభయ తెలుగు రాష్ట్రాల హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ సీతారామమూర్తి.

## మీకోసం ప్రజావాణికి 315 దరఖాస్తులు



విశాఖపట్నం: సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీకోసం కార్యక్రమానికి 315 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి. సృజన, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్ కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కరడుగట్టిన నేరస్థుడి అరెస్టు

విశాఖ క్రైం: విజయవాడ బెంజ్ సర్కిల్ ప్రాంతానికి చెందిన గంగాధర్ అలియాస్ సిద్ధార్థ్ అనే (24) ఇంటర్ వరకు చదువు కున్నాడు. విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి, విశాఖ వచ్చిన ఆయన హొటళ్లు, లాడ్జీలు గురిచేసుకుని దొంగత నాలకు పాల్పడ్డాడు. చెడు వ్యసనాలకు అలవాటుపడిన అతడు వివిధ స్థానాలలో దొంగ తనాలకు పాల్పడి ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. నిందితుని నుంచి భారీగా సొత్తు స్వాధీనం చేసుకున్నారు. 1300 గ్రాముల బంగారం, రూ. 3 లక్షలు నగదు, విలువైన వస్తువులు అన్నీ కలిపి సుమారు కోటి రూపాయలు విలువ జేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నేరస్తుడు



నగరంలోని ప్రముఖ హొటళ్లలో చోరీలకు పాల్పడినట్లు తెలిసింది. పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుని వివరాలను ఎస్పీ గోవిందరావు వెల్లడించారు. దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో సీసీఎస్ సీఐ పి పార్థసారథి, ఈస్ట్ సబ్ డివిజన్ క్రైం. సీఐ కె. రామారావు, ద్వారకా సబ్ డివిజన్ క్రైం సిఐ షణ్ముఖరావు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com